23 . 07. 2025
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ
సంపుటి :07 సంచిక : 56 , పేజీలు : 12 వెల:రూ.5/-
SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH
తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్,జులై 22( వెలుతురు):**
ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు- చెప్పారు.



## హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, సీజన్ వ్యాధులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష...



**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**

హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, సీజనల్ వ్యాధులను అరికట్టడం పై తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్న మీటింగ్లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కొనసాగుతుందన్నారు రేషన్ కార్డులో మిస్ అయిన వారి పేర్లు కూడా యాడ్ చేస్తున్నామని తెలిపారు. జీహెచ్ ఎంసీ తరుపున ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డుల జాప్యం జరిగిందన్నారు. హైదరాబాద్ జిల్లాల్లో ఉన్న 15 నియోజకవర్గాలకు 15 మంది ప్రత్యేక ఇంచార్జీలను వేసి నూతన రేషన్ కార్డులు వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.43,115 వేల రేషన్ కార్డులు కొత్తగా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు2 లక్షల 31 వేల 937యూనిట్లు కొత్తగా వస్తున్నాయన్నారు.పెండింగ్ అప్లికేషన్ ప్రాసెస్ వెరిఫికేషన్ ఎలా చేస్తే వేగంగా జరుగుతుందో చూడాలన్నారు.ఇంకా లక్ష వరకు పెండింగ్ లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లాల్లో ఎంపిక ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుందనీ, అధికారులు అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు.ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం ,పేర్లు యాడ్ చేయడం ,దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం ఒక పాలసీ తీసుకుందనీ, హైదరాబాద్ లో జరిగే ప్రక్రియ పైనే రాష్ట్రంలో పాజిటివ్ దృక్పథం ఉంటుందనీ,.ఇక్కడ జాప్యం చేయకుండా పనిచేయాలని తెలిపారు.సివిల్ సప్లయ్ ,రెవెన్యూ, జీహెచ్ఎంసీ లు సమన్వయం చేసుకొని వెరిఫికేశన్ పూర్తి చేయాలనీ,అర్హులను మాత్రమే గుర్తించాలన్నారు.

## స్కూల్స్ ఫర్ రైజింగ్‌లో ఎన్టీఆర్ జిల్లాకు అన్యాయం

**- మరిన్ని పాఠశాలలను ఎంపికచేయాలన్న ఎంపి కేశినేని**



**న్యూఢిల్లీ,జులై 22( వెలుతురు):**

కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద ఎన్టీఆర్ జిల్లాకి పాఠశాలల కేటాయింపు చాలా తక్కువగా ఉన్న అంశాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోకసభలో మంగళవారం ప్రస్తావించారు. రూల్ నెంబర్ 377 కింద ఎన్టీఆర్ జిల్లాకు పీఎం-శ్రీ పాఠశాలల కేటాయింపుపై పున: సమీక్షించి, మరిన్ని పాఠశాలల మంజూరు చేయాలనే అంశాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ లేవనెత్తారు. పాఠశాలల ఎంపికలో ఎన్టీఆర్ జిల్లాకు తక్కువ ప్రాతినిధ్యం దక్కిందని ఎంపీ కేశినేని శివనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు దశల్లో జిల్లాలో మొత్తం 827 పాఠశాలలను బెంచ్‌మార్క్ చేసినప్పటికీ, వాటిలో 550 పాఠశాలలు అర్హత ప్రమాణాలను చేరుకున్నప్పటికీ, కేవలం 27 పాఠశాలలకే ఆమోదం లభించిందని తెలిపారు. ఈ ఎంపిక శాతం కేవలం 4.9 శాతంగా ఉండటం ఏపీలోనే అత్యల్పమని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వం మొత్తం 62 పాఠశాలలను కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినప్పటికీ, వాటిలో 56శాతం పైగా పాఠశాలలు తుది ఎంపికలోకి రాకపోవడం బాధకరమని అన్నారు. జిల్లాలో జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలు నడుస్తున్నాయనీ, విద్యా మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని గుర్తుచేస్తూ, ఎంపిక పక్రియను పున:సమీక్షించాలని, మరిన్ని పాఠశాలలను ఎన్టీఆర్ జిల్లాకు మంజూరు చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఐటి మినహాయింపులో కాంగ్రెస్‌కు చుక్కెదురు

**- 199 కోట్లకు పన్ను చెల్లించాలని ట్రిబ్యునల్ ఆదేశం**




**న్యూఢిల్లీ,జులై 22( వెలుతురు):**

పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ తోసిపుచ్చింది. రూ.199 కోట్ల విరాళాలపై ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది. అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ- అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు- కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు- గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది. దీంతోఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మరోసారి తన అసలు నిజ స్వరూపాన్ని బయటపెట్టాడు
- బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ 9 వ షెడ్యూల్ లో చేర్చడం అసాధ్యం అంటున్నారు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమే..
- గతంలో పక్క రాష్ట్రం తమిళనాడు లో జరిగింది
- తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలి, ఎందుకు రిజర్వేషన్లు అమలు కావో చూస్తాం..లేదా దీనిని సాధించిపెట్టింది
- సుప్రీంకోర్టు లో ఇందిరా సహనీ కేసులో స్పష్టంగా చెప్పారు
- రాష్ట్రాల దగ్గర ప్రామాణికమైన సమాచారం ఉంటే ఎంపెరికల్ డేటా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు
- అందుకే రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేసి కేబినెట్ ఆమోదం శాసన సభ ఆమోదం , గవర్నర్ ఆమోదంతో ఢిల్లీలో ఉంది



- కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశం
- తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది బరబర్ రిజర్వేషన్లు అధికారికంగా అమలు చేస్తాం
- అనాడు మండల కమిషన్ తీసుకొస్తే కమండల్ అన్నది మీరే
- మళ్ళీ మీ యొక్క వక్ర బుద్ధిని బీసీ ల పట్ల కుట్రను బయటపెట్టారు
- తెలంగాణ లోని అన్ని బీసీ వర్గాలు, కుల సంఘాలు బీజేపీ నిజస్వరూపాన్ని గమనించి రిసర్వేషన్లు ప్రక్రియను కాపాడుకునే దానిలో ముందుండాలని కోరుతున్న
- బీజేపీ కేంద్ర ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తప్పకుండా 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిందే
- గతంలో జనహిత అభియాన్ కేసులో EWS సందర్భంగా స్పష్టంగా చెప్పింది
- EWS ఇచ్చినప్పుడు 50 శాతం రిజర్వేషన్లు కాబ్ ఎత్తివేశారు
- ప్రామాణిక నివేదిక ప్రకారం సమాచారం సుప్రీంకోర్టు లో ఉంది
- మభ్యపెడుతుంది మీరు.. ముఖ్యమంత్రి బీసీ అన్నది మీరు సిఎల్పీ నాయకుడు బీసీ ఇవ్వంది మీరు
- పార్టీ అధ్యక్షు పదవి కూడా బీసీ లకు ఇవ్వని మీరు.. మండల వ్యతిరేకించిన మీరు బీసీ లకు వ్యతిరేకంగా ఫ్యూడల్ పార్టీ లో ఉన్నారు
- సామాజిక న్యాయంతో కాంగ్రెస్ తోనే సాధ్యం..సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ
- మా ముఖ్యమంత్రి రెడ్డి అయితే ఎస్సీ ఉప ముఖ్యమంత్రి మా పీసీసీ అధ్యక్షుడు బీసీ ఉన్నారు
- మా వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్న..

హైదరాబాద్ వెలుతురు జూలై 22:

## ఏడాదిన్నరలో కొండంత చేశాం గోరంత కూడా చెప్పుకోలేకపోతున్నాం

- సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి
- అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గోబెల్ ప్రచారమే
- జిల్లా పౌరసంబంధాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**హైదరాబాద్ వెలుతురు జూలై 22 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యనివాటిని చేసినట్లుగా గోబెల్ ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేకపోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ & పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించలేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజోపయోగపనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు సన్నబియ్యం, మహిళలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా పెంపు, రుణమాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించాం. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరునమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశాం. కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం. ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత జిల్లాస్థాయిలో పౌరసంబంధాల శాఖ అధికారులదేనని ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి దశలో జిహెచ్ఎంసీ పరిధిలో
- జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్నచోటే జిం3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం
- స్థలాల గుర్తింపుపై నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమావేశం
- రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**

గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపధ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జిం3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతోపాటు జిహెచ్ఎంసీ కమీషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్‌గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుత ‌న్నారని ముఖ్యంగా హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు. పట్టణ పరిధిలోని మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జిం3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేటు వ్యక్తులకు చెందిన పేదల అధీనంలో ఉన్న స్థలాలతో పాటు కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలని, అదేవిధంగా భూదాన్ భూములను పేదల ఇండ్ల కోసం వినియోగించే వెసులుబాటు ఉన్నందున అటువంటి భూములను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని దీనికోసం ప్రతి జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసీ పరిధిలో గల 166 మురికివాడలలో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని , ఇంతవరకు హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, జిం3 పద్ధతిలో ఎన్నిఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈనెలాఖరులోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో





నియోజకవర్గానికి తొలి విడతగా ఇచ్చినట్లు 3,500 ఇండ్లకు బదులు పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించామని మంత్రిగారు తెలిపారు. 2 బిహెచ్‌కె ఇండ్లకు సంబంధించి సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిల్లో కేటాయించిన వాటిలోకి హైదరాబాద్‌లో నివసిస్తున్నవారెవరూ అక్కడికి వెళ్లడం లేదని ఫలితంగా 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇండ్ల కేటాయింపు పొంది అక్కడ నివసించని వారందరికీ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కే లను పూర్తిచేయాలని అలాగే వాటర్, కరెంట్, డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలిపోయిన 2 బి హెచ్ కే ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ విపి గౌతమ్, జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వి కన్నన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్స్‌పెక్షన్ యాప్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.

23 . 07. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 56 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జులై 22( వెలుతురు):
తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

## రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి చైర్మన్ హరివంశ్ భేటీ

- మర్యాదపూర్వక భేటీ అంటూ ప్రకటన విడుదల



న్యూఢిల్లీ,జులై 22( వెలుతురు):
రాజ్యసభ డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. సోమవారం సాయంత్రం జగదీప్ ధన్‌ఖర్ ఉప

## ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

- జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష



న్యూఢిల్లీ, జూలై22( వెలుతురు):
ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి

# మహా లక్ష్మి పథకం తో మహిళా సాధికారత

*200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం పురస్కరించుకొని నేడు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపో లు, 341 బస్ స్టేషన్ లలో సంబరాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు..*

- మరో మైలురాయి దాటిన తెలంగాణ ఆర్టీసీ
- ఇప్పటి వరకు ఆర్టీసీ లో 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- మహిళలు ఉచిత ప్రయాణ విలువ రూ.6700 కోట్లను తెలంగాణ ఆర్టీసీకి ఎప్పటికప్పుడు విడుదల చేస్తున్న ప్రభుత్వం..



హైదరాబాద్ వెలుతురు జూలై 22:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేసిన మొట్టమొదటి మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమలవుతుంది. ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. 6700 కోట్ల రూపాయల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.తెలంగాణ ఆర్టీసీకి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుంది.
ఆర్టీసీ లో ఎలాంటి ఆటంకాలు లేకుండా



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

- ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

*బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు.*

హైదరాబాద్,జులై 22( వెలుతురు):
రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

- ప్రయాణజకులు, సిబ్బంది దిగాక మంటలు
- అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు





## నిజాంపై ధిక్కార స్వరం మన దాశరథి

- నివాళి అర్పించిన మాజీమంత్రి కెటిఆర్

హైదరాబాద్,జులై 22( వెలుతురు):
తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం దాశరథి కృష్ణమాచార్య అని




## జీవో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

- ఆదివాసీ గూడాల్లో ఆనందం
- తమ పోరాటం ఫలించందని సంబరం

ఆదిలాబాద్,జూలై22( వెలుతురు):
ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు. జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో

## రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

- దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి
- ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలు పరిష్కరించాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్యా రాకూడదు
- లబ్ధిదారులకు దగ్గరలోని ఉచిత ఇసుక ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ....
- రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ వెలుతురు జూలై 22 :
తెలంగాణ ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.
మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

- మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి
- బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్

హైదరాబాద్,జులై 22( వెలుతురు):



ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు

## మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

- వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం
- నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు
- రప్పారప్పా అని బెదిరిస్తే.. బెదిరే వారు లేరు
- బెదిరింపు రాజకీయాలను జగన్ మానాలి
- మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,జులై 22( వెలుతురు):
మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. మంగళవారం పవన్ మీడియతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు

## ఇడి విచారణకు సమయం కావాలి

- నేటి విచారణకు హాజరు కాలేనన్న రానా




హైదరాబాద్,జులై 22( వెలుతురు):
ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ కేసులో ఇడి విచారణకు సమయం కావాలని నటుడు దగ్గుబాటి రానా కోరారు. ఈడీ జారీ చేసిన సమన్ల ప్రకారం రానా దగ్గుబాటి జూలై 23న విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే నేటి విచారణకు రానా

## సంపాదకీయం..

# శేషప్రశ్నగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారం!

పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే..అనూహ్యంగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా చేయడం సహజంగానే ఆశ్చర్యాన్ని కలిగించడమే కాకుండా...అనుమానాలను రేకెత్తించింది. బెంగాల్ గవర్నర్‌గా ఆయన పనితీరును ప్రశంసించిన మోడీ అనూహ్యంగా ఆయనను ఉపరాష్ట్రపతి పదవికి ఎంపిక చేశారు. వెంకయ్యనాయుడు పదవీకాలం ముగియగానే పొడిగించమో లేదా..రాష్ట్రపతిగా ప్రమోషన్ ఇవ్వడమో జరుగుతుందని అంతా అనుకున్నారు. అయితే అవేవీ జరగలేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత అన్నీ అనూహ్యాలే జరుగుతున్నాయి. అద్వానీని రాష్ట్రపతిని చేస్తారని అంతా భావించారు. బిజెపి శ్రేణులు గట్టిగా నమ్మారు. కానీ రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీని అవమానించారు. ఈ దేశానికి ప్రధాని కావాలని గట్టిగా నమ్మి పార్టీ కోసం కృషి చేసిన అద్వానీకి మోడీ అడ్డుపడ్డాడు. ఆతరవాత రాష్ట్రపతిని చేస్తారని అనుకుంటే...అప్పుడు కోవింద్ తెరపైకి వచ్చారు. ఇక అద్వానీ శకం ముగిసింది. మురళీమనోహర్ జోషి శకం ముగిసింది. పాతతరంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో ఉన్నారు. వెంకయ్యనాయుడును పార్టీ నుంచి తప్పించే క్రమంలో ఉపరాష్ట్రపతిని చేసి, ఆ తరవాత ఆయనను ఇంటికే పరిమితం చేశారు. ఇప్పుడు ధన్‌ఖడ్ రాజీనామా కూడా అనూహ్యమే అయినా మోడీ వ్యూహం ఉండేవుంటుంది. పార్లమెంటు ప్రారంభంకావడం, తొలిరోజే అనూహ్యంగా విపక్షాలు వివిధ అంశాలపై చర్చకు పట్టుబట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎందుకు రాజీనామా చేశారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజీనామాను ఆమోదించారు. ఈ మేరకు ఫైల్‌పై సంతకం చేశారు. కాగా, గత రాత్రి అనూహ్యంగా జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతో పదవి నుంచి వైదొలుగుతున్నట్లు పేర్కొన్నారు. కానీ, ఈ రాజీనామాకు అసలు కారణం అనారోగ్యం కాదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడంఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ఉపరాష్ట్రపతి రాజీనామాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. ఉపరాష్ట్రపతి సహా వివిధ హోదాల్లో దేశానికి సేవ చేసేందుకు ధన్‌ఖడ్‌కు అనేక అవకాశాలు లభించాయ న్నారు. ఆయన మంచి ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నట్లు- పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. 2022లో ఎన్డీయే తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు.విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. కానీ అలాంటిదేమీ లేకుండానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాలలో ఆసక్తికరంగా మారింది. ఓ న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభించడం, కేంద్ర ప్రభుత్వంతో వివాదం, రాజ్యసభలో జరిగిన కొన్ని సంఘటనలు దన్‌కడ్ రాజీనామా వెనక ఉన్నాయని చెబుతున్నారు. ఈ నిర్ణయం ప్రస్తుతం దేశ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ యశ్వంత్ వర్మ అనే న్యాయమూర్తి నివాసంలో భారీగా నగదు లభ్యం కావడంతో ఈ వివాదం మొదలైంది. ఈ సంఘటన తర్వాత విపక్ష పార్టీలు రాజ్యసభ లో జస్టిస్ వర్మను తొలగించేందుకు ఒక నోటీసును ప్రవేశపెట్టాయి. రాజ్యసభ అధ్యక్షుడిగా ఉన్న జగదీప్ ధన్‌ఖర్ ఈ నోటీసును ఆమోదించి, రాజ్యసభ కార్యదర్శికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ చర్య కేంద్ర ప్రభుత్వానికి నచ్చలేదని తెలుస్తోంది. విపక్షాలు ప్రవేశపెట్టిన ఈ నోటీసును ఆమోదించడం ద్వారా, న్యాయవ్యవస్థలో అవినీతిపై కేంద్రం నేరుగా చర్యలు తీసుకునే అవకాశాన్ని ధన్‌ఖర్ తప్పించారని కేంద్రం భావించినట్లు సమాచారం. ఈ విషయంపై కేంద్రంతో విభేదాలు వచ్చాయని పుకార్లు కూడా వచ్చాయి. ఈ సంఘటన తర్వాత ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చే ప్రయత్నాలు మొదల య్యాయని తెలిసింది. ఆరు నెలల క్రితం కూడా విపక్షాలు ధన్‌ఖర్‌పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చాయి. అయితే, ఈసారి కేంద్రం నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగా, ధన్‌ఖర్ అవమానకరమైన అవిశ్వాస తీర్మానానికి బదులు రాజీనామా చేయడాన్ని ఎంచుకున్నారని తెలుస్తోంది. ఈ క్రమంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని సోమవారం రాత్రి 9:25 గంటలకు ఉప రాష్ట్రపతి అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా లేఖను పోస్ట్ చేశారు. తన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం రాజీనామా చేస్తున్నట్లు- లేఖలో తెలిపారు. ఇది వెంటనే అమల్లోకి వచ్చేలా భారత ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో తన పదవీ కాలంలో సహకరించిన వారికి ధన్‌ఖడ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ప్రధానమంత్రి, రాజ్యసభ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఇవన్నీ బయటకు కనిపిస్తున్న కారణాలే అయినా ఇంకా ఇతరత్రా ఏ కారణాలు ఉన్నాయన్నది కాలక్రమంలో తెలుస్తుంది. అయితే ధన్‌ఖడ్ మోడీకి ఇష్టమైన వ్యక్తిగా అనూహ్యంగా దూసుకుని వచ్చి..అంతే అనూహ్యంగా రాజీనామా చేసి వెళ్లిపోవడమనే చర్య మాత్రం అనుమానాలను రేకెత్తిస్తూనే ఉంటుంది.

## ధన్‌ఖడ్ స్థానంలో ఎవరన్న చర్చ

**- రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పై దృష్టి**

**- బీహార్ ఎన్నికల నేపథ్యంలో కలిసివచ్చే ఛాన్స్**



**న్యూఢిల్లీ,జూలై22( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఈనేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు- తెలుస్తున్నది. బీజేపీతోపాటు- ఎన్డీయే పక్షాలకు చెందిన నేతనూ ఈ పదవి దక్కనుందని సమాచారం. ఈ నేపథ్యంలో జనతాదళ్ (యునై-టెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నది. త్వరలో బీహార్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అదే రాష్ట్రానికి చెందిన హరివంశ్‌ను ఇందుకు ఎంపిక చేసే అవకాశం ఉందని అంటున్నారు. రాజకీయంగా అ అవకాశాన్ని మోడీ ఉపయోగించుకునే తీరుతారని అంటున్నారు. బీహార్‌కు చెందిన హరివంశ్‌కు రాజకీయాలలో అనుభవజ్ఞునిగా పేరున్నది. ఉన్నత విద్యావంతుడిగా పేరుపొందారు. ఆయన తొలిసారి 2014లో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆర్థికశాస్త్రంలో పీజీ చేసియన ఆయన జర్నలిజ్యంలో డిప్లొమా అందుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందు చాలా ఏండ్లు జర్నలిస్టుగా పనిచేశారు. ప్రభుత్వ బ్యాంకులో ఉద్యోగం వచ్చినప్పటికీ జర్నలిజంపై మక్కువతో 'ధర్మయుగ్'లో సబ్ ఎడిటర్‌గా కెరీర్ ప్రారంభించారు. రవివర్, ప్రభాత్ ఖబర్ వంటి ప్రముఖ ప్రింట్ మీడియా సంస్థల్లో పనిచేశారు. ప్రభాత్ ఖబర్‌కు చీఫ్ ఎడిటర్‌గానూ వ్యవహరించారు. మాజీ ప్రధాని చంద్రశేఖర్‌కు సలహాదారుగా పనిచేసిన ఆయన.. ఆ ప్రభుత్వం కూలిపోవడంతో మళ్లీ జర్నలిజంలోకి వచ్చేశారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీ(యూ) నుంచి తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2020 నుంచి రాజ్యసభ డిప్యూటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండనుండటంతో హరివంశ్‌నే ఉపరాష్ట్రపతిగా ఎన్డీయే ప్రభుత్వం నియమించే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

## రేడియో శ్రోతలకు గుర్తుండిపోయే చిత్తరంజన్



**విజయవాడ,జూలై22( వెలుతురు:**

తన సలలిత రాగ సుధారసంతో ఓ తరాన్ని మైమరిపించిన స్వరనిధి డా. మహాభాష్యం చిత్తరంజన్. ఆయన మరణించి రెండేళ్లు అవుతోంది. అయితే పాతతరం వారికి ముఖ్యంగా రేడియో విన్న వారికి చిత్తరంజన్ చిరపరిచితుడు. ఓ రకంగా రేడియోకు ప్రాహుఖ్యం తగ్గడంతో పాటు అలాంటి వారంతా వెళ్లిపోడం వెలితిగా అనిపించింది. రేడియో వింటూ అదే మహదానందంగా మురిసి పోయిన నిన్నటి తరానికి - సరళమైన, మధురమైన లలిత సంగీతపు రుచి చూపించిన స్వరమాంత్రికుడు చిత్తరంజన్. చిత్తరంజన్ రెండేళ్ల క్రితం జూలై 21న పరపదించారు. కూర్చోలేని పరిస్థితిలో కూడా ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎనిమిదేళ్ల ప్రాయంనుంచే అప్పటి నిజాం ఆధీనంలోని దక్కన్ రేడియోలో పాడటంనుంచి, బాలమురళీకృష్ణగారి శిష్యరికంలో ఆయనతో కచేరీల్లో పాల్గొన్న రోజుల్నుంచి, రేడియోలో చేరి తేటతేట తెలుగు పదాల సుమధుర లలిత సంగీత బాణీలతో ఆబాలగోపాలాన్ని మైమర పించిన రోజులనుండి, ఎందరెందరికో గాయనీగాయకులుగా మరోజన్మ ఇచ్చిన మహానుభావుడాయన. సంగీత కుటుంబంలో జన్మించి, లలిత సంగీతాన్నే ఊపిరిగా చేసుకొని ఇక తన గాత్ర మాధుర్యాన్ని అందించారు. నేటి విపరీత పోకడల సంగీతపు హోరులో వారి పంచిన స్వర రుచి ఎంతకమ్మనో ఈ తరానికి తెలియకపోవచ్చు. కాని ఆయన ఎన్నో ఆపాత మధురమైన బాణీలు రేడియో రోజులనాటి తరానికి సాక్షులమైన వారి చెవులలో ఇప్పటికీ గింగురుమంటాయి. చిత్తరంజన్ అంటేనే తెలుగు రేడియో అన్నంతగా ఆయన మైమరపించారు. ఓ రకంగా చెప్పాలంటే ఆధునిక సోషల్ మీడియా, టీవీలు అగ్రభాగాన ఉన్నా.. ఆనాటి రేడియో కార్యక్రమాలే ఎంతో మిన్న అన్నట్లుగా ఉండేవి. అలా అవి ప్రజాదరణ పొందడానికి చిత్తరంజన్ లాంటి వారు ఎందరో కృషి చేశారు. ఆయనకునివాళిగా తెలుగువారు గుర్తుంచుకునేందుకే ఈ ప్రయత్నం.

## ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ చర్చ

**- అనూహ్య రాజీనామాకు కారణాలపై ఆరా**

**- లోతైన కారణాలు ఉంటాయని జైరామ్ రమేశ్ అనుమానం**



**న్యూఢిల్లీ,జూలై22( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఇంత సడన్‌గా ఎందుకు రాజీనామా నిర్ణయం తీసుకున్నారని ఆరా తీస్తున్నారు. ధన్‌ఖడ్ అనూహ్య రాజీనామాపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ అనుమానాలు వ్యక్తం చేసింది. అనారోగ్య కారణాలతో వైదొలుగుతున్నట్లు ఆయన చెప్పినప్పటికీ.. అది కారణం కాకపోవచ్చని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'ధన్‌ఖడ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీకి అధ్యక్షత వహించారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి కిరణ్ రిజిజుతో సహా పలువురు దీనికి హాజరయ్యారు. చర్చ అనంతరం సాయంత్రం 4.30కు మళ్లీ సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. అయితే, మరోసారి భేటీకి రిజిజు, నడ్డా రాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ధన్‌ఖఢ్ మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. దీన్ని బట్టి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 4.30 మధ్య ఏదో పెద్ద విషయమే జరిగిందని జైరామ్ రమేశ్ అనుమానం వ్యక్తం చేశారు. రిజిజు, నడ్డా ఉద్దేశపూర్వకంగానే సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈక్రమంలోనే ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ధన్‌ఖఢ్ ప్రకటించారు. ఆరోగ్య కారణాల దృష్ట్యా ఇలా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దాన్ని మనం గౌరవించాలి. కానీ, అందుకు చాలా లోతైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోందని రమేశ్ రాసుకొచ్చారు. తన పదవీకాలంలో రైతుల సంక్షేమంపై ధన్‌ఖఢ్ నిర్భయంగా మాట్లాడేవారని రమేశ్ పేర్కొన్నారు. ప్రజాజీవితంలో న్యాయపరమైన జవాబుదారీతనం, సంయమనం గురించి గట్టిగా మాట్లాడారన్నారు. ఆయన నిబంధనలు, ప్రొటోకాల్‌కు కట్టుబడి ఉన్నారన్నారు. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైన సంగతి తెలిసిందే. తొలి రోజు కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖఢ్ రాత్రి అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. ఈ క్రమంలోనే ఆయన వైదొలగాలని నిర్ణయించుకోవడం అనుమానాలను కలిగిస్తోంది. ధన్‌ఖఢ్ రాజీనామాతో రాజ్యసభ సమావేశాలను ప్రస్తుతానికి డిప్యూటీ-ఛైర్మన్‌గా ఉన్న జేడీయూ నేత హరివంశ్ నడిపించనున్నారు. ఉదయం నుంచి ఎగువసభను సజావుగా నడిపించిన ఆయన రాత్రికి తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ముర్ముకు పంపారు. దీంతో ఆయన రాజీనామాపై ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. అనారోగ్య కారణాలతో పదవి నుంచి దిగిపోతున్నట్లు- ధన్‌ఖడ్ చెప్పినప్పటికీ.. ఆయన రాజీనామాపై ప్రతిపక్ష పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య కారణాలతోనే పదవి నుంచి దిగిపోతున్నట్లు- చెప్పారని.. దాన్ని మనం గౌరవించాలని జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఆయన రాజీనామా వెనుక ఏదో లోతైన కారణమే ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

# పూర్తికాలం పదవిలో కొనసాగుతానని వెల్లడి

## అంతలోనే రాజీనామా చేయడంపై అనుమానాలు

**న్యూఢిల్లీ,జూలై22( వెలుతురు):**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో దేశ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి రాజీనామా చేయడంతో ఎందుకిలా అన్న చర్చ సాగుతోంది. పది రోజుల క్రితమే ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధన్‌ఖర్ ప్రస్తుతం పూర్తికాలం ఉప రాష్ట్రపతి పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. జులై 10న జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ.. 'నేను ఆగస్టు 2027లో సరైన సమయంలో దైవ నిర్ణయానికి లోబడి పదవీ విరమణ చేస్తాను' అని స్పష్టం చేశారు. ఆయన 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే, పది రోజుల క్రితం పూర్తి కాలం ఈ పదవిలో కొనసాగుతానని చెప్పిన ఆయన.. ఇప్పుడు అనూహ్యంగా రాజీనామా చేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి



వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. 2022లో ఎన్డీయే తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు- గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు.ది.రైతు బిడ్డగా పేరుగాంచిన ధన్‌ఖఢ్ రైతు సమస్యల విషయంలో మోదీ ప్రభుత్వ తీరును పలుసార్లు తప్పుపట్టారు. అంతర్జాతీయంగా భారత్ వెలిగిపోతుంటే మరి దేశంలో రైతులు ఎందుకు సంక్షోభంలో ఉన్నారని ఆయన ఓ సందర్భంలో కేంద్రాన్ని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదని కూడా మోదీ సర్కారును ఆయన బహిరంగంగానే నిలదీశారు. సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన ధన్‌ఖఢ్ 1951 మే 18న రాజస్థాన్‌లోని జుంజ్‌జునూ జిల్లాలోని కిథానా గ్రామంలో జన్మించారు. గతంలో కాంగ్రెస్, జనతాదళ్‌లో ఉన్న ధన్‌ఖఢ్ 2003లో బీజేపీలో చేరారు. ఉపరాష్ట్రపతిగా ఆయన ప్రతిపక్ష పార్టీలతో తీవ్రంగా విభేదించారు. 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా పనిచేసిన ధన్‌ఖఢ్ మమతా బెనర్జీ ప్రభుత్వంతో పూర్తి స్థాయిలో ఘర్షణ వాతావరణాన్ని ఎదుర్కొన్నారు. తరచూ ప్రభుత్వంతో విభేదాలతో వార్తల్లో నిలిచారు. ధన్‌ఖఢ్ వైఖరిని మమతాబెనర్జీ తీవ్రంగా ఆక్షేపించారు.

(మొదటి పేజీ తరువాయి..)

## రాష్ట్రపతి ముర్ముతో డిప్యూటి ఛైర్మన్ హరివంశ్ భేటీ

రాష్ట్రపతిగా రాజీనామా చేయగా మంగళశార్ రాష్ట్రపతి దానిని ఆమోదించారు. ఈ నేపథ్యంలో హరివంశ్ రాష్ట్రపతిని కలువడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి భవన్ 'ఎక్స్' పోస్ట్‌లో భేటీకి సంబంధించిన చిత్రాన్ని షేర్ చేసింది. రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును మర్యాదపూర్వకంగా కలిసినట్లు- తెలిపింది. జగదీప్ ధన్‌ఖర్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే పదవికి రాజీనామా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఉదయం హరివంశ్ సభకు అధ్యక్షత వహించారు. అయితే, విపక్షాల ఆందోళనలతో ప్రారంభమైన కొద్దిసేపటికే రాజ్యసభ కార్యకలాపాలు బుధవారానికి వాయిదాపడ్డాయి. ఉపరాష్ట్రపతి రాజీనామా కారణంగా రాజ్యసభ ఛైర్మన్ పదవి సైతం ఆటోమేటిక్‌గా ఖాళీ అయ్యింది. ఉపరాష్ట్రపతి ఎగువ సభకు ఎక్స్-అఫిషియో ఛైర్మన్. ఈ పరిస్థితుల్లో ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం తెలుపడంతో వర్షాకాల సమావేశాల్లో రాజ్యసభ కార్యకలాపాలు మొత్తం డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ చూసుకోనున్నారు. పార్లమెంట్ సమావేశాల తొలిరోజున జగదీప్ ధన్‌ఖర్ చురుగ్గానే కనిపించారు. ఉదయం సభలో సానుకూలంగా చర్చలు జరపాలని ఆయన సభ్యులకు సూచించారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మాన నోటీసును అంగీకరించిన ఆయన.. ప్రక్రియను వివరించారు. జస్టిస్ శేఖర్ యాదవ్‌పై సమర్పించిన అభిశంసన నోటీసులో ఒక ఎంపీ డబుల్ సంతకంపై విచారణను చేయనున్నట్లు- తెలిపారు. అయితే, ఆరోగ్య కారణాలు పేర్కొంటు- ఆయన తక్షణం అమలులోకి వచ్చేలా ఆయన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన రాజీనామా లేఖలో వైద్యుల సూచన మేరకు ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చేందుకు రాజీనామా చేస్తున్నట్లు- ఆయన వెల్లడించారు.ఆయన మార్చిలో ఎయిమ్స్‌లో చేరారు. ఆ తర్వాత వైద్యులు ఆయనను ఢిల్లీ వెలుపలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. జూన్‌లో ఉత్తరాఖండ్‌లోని కుమావున్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వేదికపైనే స్పృహ కోల్పోయారు. ఆ రోజు వేడి పరిస్థితులు ఉన్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ నెల ప్రారంభంలో ఆయన కేరళలో పర్యటించారు. ఈ సమయంలో ఆరోగ్యం క్షీణించగా.. భార్య ఆయనకు అండగా ఉన్నారు. జులై 17న ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో స్వల్పంగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆయన భార్య మంచినీళ్లు తీసుకువచ్చి ఇవ్వగా పరిస్థితి మెరుగైంది. ఈ క్రమంలోనే ఆయన ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వైద్యుల సూచనల మేరకు కీలక బాధ్యతల నుంచి తప్పుకున్నట్లు- తెలుస్తున్నది.

## ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ,జులై 22( వెలుతురు):**

ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మాదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మాదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు- చేసుకోకపోవడంతో ప్రయాణికులు, అధికారులు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

## నిజాంపై ధిక్కార స్వరం మన దాశరథి

మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కవిగా, రచయితగా.. తన రచనలతో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన దాశరథి శతజయంతి సందర్భంగా నివాళులర్పించారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర యుద్ధం సాగించి ధిక్కార స్వరం వినిపించిన వైతాళికుడు. రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్పకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంలో సమరం లాంటి సంకలనాలు, అద్భుత కావ్యాలు రచించారు. పీడిత ప్రజల గొంతుకగా జీవించిన దాశరథి తెలంగాణ ప్రజల ఉద్యమ స్ఫూర్తికి ప్రతిరూపం. అంతటి మహాకవిని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం సముచితంగా గౌరవించింది. వారి పేరిట సాహితీ పురస్కారాన్ని ఏర్పాటు- చేసి.. జయంతిని అధికారికంగా నిర్వహించింది. ఆ మహనీయుడి రచనలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు.

## ఇడి విచారణకు సమయం కావాలి

దగ్గుబాటి హాజరు కావట్లేదు. ఈ విచారణకు మరింత సమయం కావాలని ఈడీని రానా కోరినట్లు సమాచారం. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ టాలీవుడ్‌తో పాటు పలు ఇండస్ట్రీలో ఉన్న సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నోటీసులు అందుకున్న వారిలో రానా దగ్గుబాటి, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులు ఉన్నారు. వీరికి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతోంది. ఈ యాప్‌ల ద్వారా కోట్లాది రూపాయల అక్రమ లావాదేవీలు జరిగాయని ఈడీ అనుమానిస్తోంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సినీ సెలబ్రిటీ-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేసులు నమోదు చేసింది. రానా దగ్గుబాటి గతంలో జంగ్లీ రమ్మీ అనే యాప్‌ను ప్రమోట్ చేశాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే, రానా పీఆర్ టీమ్ దీనిపై స్పందిస్తూ.. చట్టబద్ధంగా ప్రభుత్వం ఆమోదించిన గేమింగ్ యాప్‌లకు మాత్రమే రానా బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించాడని ఆ ఒప్పందం 2017లోనే ముగిసిందని అతడి టీమ్ తెలిపింది.

# మహా లక్ష్మి పథకంతో మహిళా సాధికారత

నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహా లక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్లు ,కండక్టర్ లు , శ్రామిక్ లు ,ఇతర సిబ్బంది అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత, ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని దూరపు ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయం అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రతి మహిళా నెలకు 4-5 వేల రూపాయల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటున్నారు. ఆర్టీసీ లో 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపో లు ,341 బస్ స్టేషన్ రేపు జరిగే కార్యక్రమాలు బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలి. అన్ని డిపోలలో మరియు ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించబడతాయి. ఈ సంబరాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు/మంత్రులు/ ఎమ్మెల్యేలు/ మేయర్లు/ వీఐపీలను సమావేశానికి ఆహ్వానించాలి. మహిళా ప్రయాణీకులు/ ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల/కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలి. డిపోలు మరియు ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా మరియు బహుమతితో సత్కరించనున్నారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు వ్యాస రచన / రంగోలి / చిత్రలేఖనం నిర్వహించాలి. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలి.ఈ పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు & 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్‌లు/భద్రతా సిబ్బందిని సత్కరించాలి.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు

చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మూడు దఫాలుగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి సామాన్యులను ముఖ్యంగా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని సస్పెండ్ చేయడానికైనా వెనుకాడబోమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో కొంతమంది అధికారులు రైతులను ఇబ్బంది పెడుతున్నారనే సమాచారం ఉందని ఇది పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు.

రెవెన్యూ సదస్సుల్లో 8.65లక్షల దరఖాస్తులు వచ్చాయని ఇందులో ప్రధానంగా సాదాబైనామా, సర్వేనెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్ , అసైన్డ్ ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని వీటిని ఐదు విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలన జరిపి ఆగస్టు 15వ తేదీలోగా వీలైనన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. సాదాబైనామాల అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పుకోసం వేచిచూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాల్లోని అసైన్డ్‌ల్యాండ్, లబ్ధిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీ లోగా ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్లకు సూచించారు.

దరఖాస్తుల సంఖ్యను తగ్గించుకోవడానికి ఇష్టం వచ్చిన రీతిలో తిరస్కరించకూడదని, తిరస్కారానికి గల కారణాలను లిఖిత పూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

ఈనెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిపీవోలకు , జె ఎన్ టి యు ఆధ్వర్యంలో లైసెన్స్ డ్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని ఇందుకు అవసరమైన ఏర్పాట్లను చేసుకొని పకడ్బందీగాపరీక్ష నిర్వహించాలన్నారు.

### ఇంటి నిర్మాణంలో పేదవాడికి ఏ సమస్య రాకూడదు

పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమ్మెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏ సమస్య రాకుండా చూడాలని అలాగే ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పనిచేసేలా కలెక్టర్లు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని , ఇది సరైన విధంగా లబ్ధిదారులకు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులపై రవాణా భారం అధికంగా పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందేవిధంగా చూడాలన్నారు. బేస్‌మెంట్ నిర్మాణం కోసం అక్కడక్కడ అందుబాటులో ఉన్న మట్టిని తీసుకెళ్తున్న లబ్ధిదారులపై పోలీసులు కేసులు నమోదుచేయడం సరైన చర్య కాదని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే ఇల్లు కేటాయించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నాకూడా ప్రతి సోమవారం చెల్లింపులు జరుపుతున్నామని అయితే సాంకేతిక సమస్యలతో కొంతమంది లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ కావడం లేదని ఇటువంటి సమస్యలను ముందుగానే గుర్తించి లబ్ధిదారునికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. 2 బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలన్నారు.

### జివో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చివరకు జివోను రద్దు చేసేలా చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను -టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నివేదిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు- రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ఢాంటే అన్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్‌ఎస్ కీలక నేతలతో పాటు-.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

# మద్యనిషేధం పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీ

తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహారించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించు కోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. రాజధాని అమరావతి భూ సమీకరణపై తన నిర్ణయాన్నిఇప్పటికే సీఎం చంద్రబాబుకి చెప్పానని.. సీఎం కూడా తన అభిప్రాయంతో ఏకీభవించారని



పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అందరిని ఒప్పించి వాళ్లను కూడా భాగస్వాములుగా చేసి ముందుకు వెలుదామని చెప్పానని.. అందుకు సీఎం కూడా ఒప్పుకున్నారని తెలిపారు. మనం అమరావతి ఏకైక రాజధాని అని చెప్పి అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. అందుకనే వివాదాలు చేయకూడదని చెప్పానని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమని ఉద్ఘాటించారు. మంచి సినిమా కథలు వస్తే నిర్మాతగా వ్యవహారిస్తానని.. ఈ అంశాలన్నీ కూడా సీఎం చంద్రబాబుకు కూడా చెప్పానని గుర్తుచేశారు. సీఎంకు చెప్పిన అనంతరేమే సినిమాల గురించి నిర్ణయాలు తీసుకున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## శ్రీ సాయినగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక.




అధ్యక్షుడిగా సుదర్శన్ రెడ్డి.

మేడిపల్లి వెలుతురు జూలై 22:పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా సుదర్శన్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని,ఎలాంటి సమస్యలు ఉన్నా దృష్టికి వస్తే తక్షణమే పరిష్కరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తున్నాము.నూతన కార్యవర్గ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి కాగా ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి,సత్యనారాయణ,ట్రెజరర్ బాపురాజు,జాయింట్ సెక్రెటరీ,మనోజ్,రాజు నాయక్,జనార్దన్ రెడ్డి,సంఘటన కార్యదర్శులు,జయంతి నాయక్,నాగార్జున,మదనచారి ఎన్నికైయ్యారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొని ఎన్నుకున్నారు.

## బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యం కాదనడం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మూర్ఖత్వానికి నిదర్శనం

**- బిజెపి బీసీ వ్యతిరేక చర్యలు మానుకోవాలి.**

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జూలై 22:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ఢిల్లీలోని మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచడం సాధ్యం కాదని వాటిని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చలేమని చెప్పడం ఆయన మూర్ఖత్వానికి నిదర్శనం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బిజెపి వారు గల్లీలో ఒక మాట ఢిల్లీలో ఒక మాట మాట్లాడుతున్నారని అసలు బీసీ రిజర్వేషన్లపై బిజెపి వైఖరేమిటో స్పష్టం చేయాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ఎన్.రామచంద్రరావుకు బిజెపి అధ్యక్ష పదవి ఇస్తే ఇలాగే మాట్లాడతారని అన్నారు. బిజెపి బీసీ వ్యతిరేక చర్యలు మానుకోవాలని లేకపోతే భవిష్యత్తులో బిజెపి పార్టీకి పుట్టగతులుండవన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ఓయూ ఇన్చార్జి గోదా రవీందర్ పాల్గొన్నారు.

## కోటి ఈఎన్టీ హాస్పిటల్ బోనాలు



**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**
మంగళవారం రోజున ఈఎన్టీ ఆసుపత్రిలో కనకదుర్గ మహాలక్ష్మి అమ్మవారికి ఉద్యోగులు బోనాల సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు ప్రధాన కార్యదర్శి శ్రీ డాక్టర్ ఎస్ ఎఫ్ హుసేని ముజీబ్ గారు మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గారు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్ అసోసియేట్ ప్రెసిడెంట్ కే ఆర్ రాజ్ కుమార్ పబ్లిసిటీ సెక్రటరీ వైదిక శాస్త్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీధర్ ముకీం ఖురేషి మరియు ఈ ఎన్ టి అధ్యక్షులు తూముకుంట రాజు కార్యదర్శి భాస్కర్ కోశాధికారి రవి ఆఫీస్ సూపరెంటెంట్ సునీల్ ఫార్మసిస్ట్ శ్రీహరి హెల్త్ ఇన్స్పెక్టర్ సురేందర్ కాంట్రాక్ట్ సూపర్వైజర్ శ్రీనివాస్ ఉద్యోగ మిత్రులు పాల్గొన్నారు.

## బిజెపి మంచాల మండల కార్యవర్గం కమిటీ ప్రకటన

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**

**- మంచాల మండలం బిజెపి అధ్యక్షుడు నుకం విజయ్ కుమార్(రాజు)ముదిరాజ్**



**మంచాల వెలుతురు జులై 22** మంచాల మండలం బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారి ఆదేశాల మేరకు మంచాల మండలం బిజెపి పార్టీ మండల కార్యవర్గ సభ్యులను నియమించిన మంచాల మండలం బిజెపి అధ్యక్షుడు నుకం విజయ్ కుమార్ (రాజు) ముదిరాజ్ మండల ప్రధానకార్యదర్శిలుగా వెదిరే జగదీశ్వర్ రెడ్డి కారింగు రాజుగౌడ్ ఉపాధ్యక్షులుగా యాట రమేష్ ముదిరాజ్ నర్ల కృష్ణ యాదవ్ పోలగోని రాజేశ్వరి దేవరనాయక్ కోశాదికారిగా గంట నరసింహారెడ్డిని నియమించారు ఈసందర్భంగా మండలం అధ్యక్షుడు విజయ్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గసభ్యులు రాబోయే స్థానికసంస్థల జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో చురుకుగా పని చేయాలి మన బిజెపి కేంద్రప్రభుత్వం ప్రజలకు కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అర్థం అయ్యేలా ప్రచారం చేయాలి అన్నారు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో మన బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయటానికి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంకావాలి అన్నారు

## కబ్జాదారులకు కాసులు కురిపిస్తున్న

# ప్రభుత్వ భూములు..!

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టాలు.
### రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు.
### అధికారుల నామమాత్రపు చర్యలు.





**మేడిపల్లి వెలుతురు జులై 22:**
మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా దారులకు కనక వర్షం కురిపిస్తున్నాయి.ప్రభుత్వ భూములలో రాత్రి రాత్రే నిర్మాణాలు చేపడుతూ యూదేచ్ఛగా ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు.అంతే కాకుండా ఎప్పుడో సర్కారు పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలను ఇప్పుడు పాత తేదీలలో సృష్టించే విషయంలో బహిరంగ మార్కెట్ లో అందరికి తెలిసిన విషయమే.సర్కారు భూములు కబ్జాకు గురువుతున్న విషయం అందరికి తెలిసిన కనీసం వాటిని పరిరక్షించడానికి ఏలాంటి చర్యలు తీసుకోక పోవడం చూస్తుంటే కబ్జాల్లో "తల పాపం తిలా పిడికెడు" ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### సర్కారు భూములే ఆదాయవనరులు...

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి బోడుప్పల్ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 63/26 నుండి 63/39 లో సుమారు 100 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులు చూపిస్తున్నాయి.కానీ వాస్తవంగా మాత్రం కేవలం ఇరవై, ముప్పై రెండు ఎకరాలు మాత్రమే ఉంటుందనేది అంచనా.మిగిలిన భూమి పూర్తి స్థాయిలో కబ్జాలకు గురైంది.రాత్రికి రాత్రే ఇంటి పట్టాలు తయారు చేయాడం ఇండ్ల నిర్మాణం చేయాడం ఇక్కడ పరిపాటిగా మారింది.ఇలా చేపట్టిన ఇండ్లల్లో ఉండేది మాత్రం పేదలే అయిన దాని నిర్మాణం వెనుక ఖద్దరు నేతల హస్తం పెద్ద యెత్తున ఉందనేది



బహిరంగ రహస్యం.ఇక్కడ ప్రస్తుతం భూమి ధర గజం ముప్పై వేల వరకు ఉంటుంది.ఇక్కడ 60,80,120 గజాల చొప్పున ప్లాట్లు చేయాడం,అ ప్లాట్లకు నోటరి లేదా పాత పట్టాలు సృష్టించి క్రయవిక్రయాలు చేయాడం జరుగుతుంది.ఈ స్థలాలలో ఎక్కువగా రాత్రి పూట లేదా ప్రభుత్వ సెలవు దినాల్లో ఎక్కువ భాగం నిర్మాణాలు చేస్తుంటారు.పేరు పెదలది కాగా ఆదాయం మాత్రం పెద్దల జేబుల్లోకి వెళ్తుంది.

### అధికారులపై వత్తిడిలు...

ప్రభుత్వ భూములను పూర్తి స్థాయిలో సంరక్షించి ప్రజా అవసరాలకు వినియోగించాలనేది రెవెన్యూ అధికారుల అలోచన కానీ ఇక్కడ కబ్జాలను అరికట్టడంలో రెవెన్యూ అధికారులు ఒక అడుగు ముందుకు రెండడుగుల వెనక్కి అనే చందంగా వ్యవహరిస్తున్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణ పూర్తి స్థాయి భాద్యత రెవెన్యూ అధికారులదే అయిన కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకి నిర్లక్ష్యం అంటే వారి నుండి ఏలాంటి సమాధానం రాదు.ఎప్పుడైనా రెవెన్యూ సిబ్బంది చర్యలు తీసుకోవడానికి వెళ్ళిన వారికి పలువురు రాజకీయ పార్టీల నేతల నుండి తీవ్రమైన వత్తిడిలు వస్తూనే ఉంటాయి.మరీ రాజకీయ నాయకుల వత్తిడిలకు తలొగ్గి సర్కారు భూములను కబ్జా చేస్తున్న వారికి సహకరిస్తారా లేక తమ వృత్తి ధర్మాన్ని ఉపయోగించి సర్కారు భూములను కాపాడుతారా అనేది వేచి చూడాలి.

### చర్యలు తీసుకుంటున్నాం

బోడుప్పల్ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా ఎప్పటికప్పుడు కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము.ఇప్పటికే అక్కడ భూముల వివరాలను ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక అందించడం జరిగింది.రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన పలువురిపై ఇప్పటికే కేసులు నమోదు చేశాం.భవిష్యత్తులో కూడా కబ్జాకు పాల్పడిన వారెవరైనా వారిపై కఠిన చర్యలు ఉంటాయి.



**హసీనా,**
**మేడిపల్లి మండల తహసీల్దార్.**

## దేవేందర్ నగర్ కాలనీ పేస్ 2 నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా చిన్నం గణేష్**

**- ప్రధాన కార్యదర్శిగా బైరు మధు.**

**- కోశాధికారిగా పారుపల్లి సోమనరసింహ**

**మేడిపల్లి వెలుతురు జూలై 22:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ పేస్టు అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించి,పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జన్న రాజు,దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు చిన్నం గణేష్,ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్



యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తానని,కాలనీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి కాలనీని అన్నివిధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని సూచించారు.అనంతరం కాలనీ అధ్యక్షులు చిన్న గణేష్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ కాలనీ అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్న తీరుస్తానని అన్నారు.అనంతరం కాలనీ అసోసియేషన్ సభ్యులని అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు బైరుగొండ మల్లేష్,ప్రధాన కార్యదర్శి బైరు మధు,కోశాధికారి



పారుపల్లి సోమనసింహ, ముఖ్య సలహాదారులు సత్తయ్య, యాదగిరి, అంజయ్య, బాలేశం, ఉపాధ్యక్షులు బడక సోములు,జోగు ఆంజనేయులు,భీమగోని రవి గౌడ్,మన్నె గోవర్ధన్,ఉప కోశాధికారులు కర్ర బీరప్ప,మల్యాల రాజశేఖర్,ఎస్కే అబ్దుల్లా,కప్పే బిక్షపతి,గొడుగు కరుణాకర్,ఏనుగు భాస్కర్,చిన్నం రాములు,గిరి,బొంగు మల్లేష్,తాటిపల్లి నాగరాజు,తాటిపల్లి సాయికుమార్,తుప్పలు శ్రీశైలం,శ్రీశైలం, మల్లయ్య, మేనయ్య ,సోమయ్య కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బీసీ ద్రోహుల పార్టీ

**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**
బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు నిన్న ఢిల్లీలో ప్రకటించడానికి బీసీలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని, బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే బిజెపి బీసీల ద్రోహుల పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు హైదరాబాదులోని దోమలగూడలో ఉన్న బీసీ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ప్రజల శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి గా ఉన్నప్పుడే ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆయనకు ఉందని ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి చేపట్టిన ఢిల్లీ పర్యటనలో సామాజిక రిజర్వేషన్లపై తనకున్న వ్యతిరేక భావాన్ని, బీసీ రిజర్వేషన్లపై లేనిపోని అబద్ధాలు చెబుతూ తనకున్న విషం వెళ్లగక్కాడని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగు విధించిందని చెబుతున్న రామచంద్రరావు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు విషయంలో పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న విషయం స్వతగా న్యాయవాది అయిన ఆయనకు తెలవద? అని జాజుల ప్రశ్నించారు బిజెపి పార్టీలో బీసీ నేతలను పార్టీ నుండి పొమ్మనకుండా పొగ పెట్టి గెంటివేసే కుట్ర



జరుగుతుందని, అందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉపరాష్ట్రపతి జనదేవ్ దన్కర్ చేత రాజీనామా చేయించారని, హర్యానా గవర్నర్ దత్తాత్రేయను పదవి నుండి తొలగించారని, బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళిన బిజెపి కనీసం ప్రతిపక్ష నేత కూడా అత్యంత సీనియర్ అయిన నాలుగు సార్లు శాసనసభ సభ్యులు ఎన్నికైన రాజా సింగ్ ఇవ్వకుండా అవమానించి పార్టీలో నుండి గెంటివేశారని, అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు ఇస్తామని నమ్మించి ఇవ్వకుండా మోసం చేశారని, శ్రీనివాస్ గౌడ్ బిజెపి పై మండిపడ్డారు బిజెపి బీసీలను పంపించడం ఉపరాష్ట్రపతి తో ఆగదని భవిష్యత్తులో బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీని కూడా ప్రధాని పీఠం నుండి దించి వేయడానికి కుట్రలు చేస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని 42 శాతం బీసీ రిజర్వేషన్లు 10 శాతం ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తున్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతుంటే, డాక్టర్ లక్ష్మణ్ మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని చెబుతున్నారని, ఇప్పుడు తీరా రామచంద్రరావు మాత్రం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం కుదరదని చెప్పుండడం చూస్తే బీసీ రిజర్వేషన్ల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి కి వారి మాటలు నిదర్శనమని ఆయన అన్నారు నాటి మండల కమిషన్ నుండి మొదలుకుంటే నేటి బీసీ రిజర్వేషన్ల వరకు బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నదని దీనిని బిజెపి పార్టీలో ఉన్న బీసీలంత గ్రహించి బిజెపి కి రాజీనామా చేసీ బీసీల నిరసనను తెలియజేయాలని ఆయన కోరారు బిజెపిలో అగ్రకు అగ్రకులాల హిందువులకు ఒకరకంగా బీసీ హిందువులపై ఇంకొక రకంగా వ్యవహరిస్తూ బీసీ హిందువులపై కక్షగట్టి వివక్షతతో వ్యవహరిస్తుందని ఈ వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీసీలంతా ఏకమై బిజెపిని రాజకీయంగా భూస్థాపితం చేస్తారని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు 48 గంటల్లోగా బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ కానీ రామచంద్ర రావు చేసినటువంటి వాక్యాలు ఉపసంహరించుకోకపోతే బిజెపి కార్యాలయం ముందు చాకిరేవు నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడిస్తామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు కుందారం గణేష్ చారి చైర్మన్ బీసీ కుల సంఘాల జేఏసీదకుల్కచర్ల శ్రీనివాసు ముదిరాజ్ కార్యనిర్వాహక అధ్యక్షులు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, రావులకోల్ నరేష్ ప్రజాపతి, గూడూరు భాస్కర్ మేరు, బూడిద మల్లికార్జున్ యాదవ్, పానుగంటి విజయ్, వరికుప్పల మధు, నాగరాజ్ గౌడ్, తారాకేశ్వరి, కడారివెంకటేష్ గౌడ్, పాలకూరి కిరణ్, ఇంద్రం రజక, గణం నరసింహ కూర్మ, సమతా యాదవ్, సంధ్యారాణి, దేవిక, లావణ్య,తదితరులు పాల్గొన్నారు

## సెట్విన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ను విస్మరించడంపై ఆగ్రహం

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్**



**జహీరాబాద్ వెలుతురు జూలై 22:**
2 లక్షలకు పైచిలుకు ఓట్లు ఉన్న నియోజకవర్గ శాసనసభ సభ్యునిగా ప్రజలు విస్పష్ట తీర్పుతో గెలిపించిన దళిత ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు ను ఇటీవల అధికారిక కార్యక్రమం అయిన సెట్విన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు ఏర్పాటు చేసిన పోస్టర్లో స్థానిక శాసనసభ సభ్యులు కొనింటి మణిక్ రావు(ఎస్సీ) బొమ్మ లేకపోవడంపై న్యాల్కల్ మండల తాజా మాజీ జడ్పిటిసి బోడ స్వప్న భాస్కర్ అగ్రహం వ్యక్తం చేస్తూ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా స్వప్న భాస్కర్ మాట్లాడుతూ అధికారం ఎవరికి శాశ్వతం కాదని, ప్రజలకు మంచి చేసే వారికి ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తారని, జహీరాబాద్ శాసనసభ స్థానం ఎస్సీ లకు రిజర్వుడ్ అయినందున నియోజకవర్గంపై ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం కనుసన్నల్లో జరిగిన అధికారిక కార్యక్రమంలో దళిత ఎమ్మెల్యే మణిక్ రావు ఫోటో లేకపోవడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, నియోజకవర్గంలో ప్రజలు ఎమ్మెల్యేగా మణిక్ రావు ని ఆశీర్వదించారని, అధికారిక కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కు ప్రాధాన్యత ఇవ్వాలని, లేని యెడల జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## మహిళా సంఘాలు బ్యాంకు లోన్లను డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించాలి

**-ఆడీషనల్ ఆఫీసర్ సరస్వతి.**



**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**
మనోహరాబాద్ మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో సమావేశము జరిగింది. ఈ సమావేశానికి గౌరవ అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడీషనల్ డీఆర్వో మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ డబ్బులను డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించాలని, మహిళలు బ్యాంకు లోన్ ద్వారా తీసుకున్న రుణాలను శ్రీనిధి మహిళా ఋణాలలాగా ఫోన్పే గూగుల్ పే ద్వారా చెల్లించాలని సూచించడం జరిగింది. జిల్లాలోనే మొట్టమొదటి సారిగా మనోహర బాధ్ మండలంలో ఒక మాడల్ గా ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పెంటా గౌడ్ మహిళా సంఘాల అధ్యక్షులు లత సువార్త రాణి రమ్య గంగ కార్యనిర్వాహక సభ్యులు,సీసీలు కృష్ణవేణి విజయలక్ష్మి శోభారాణి మరియు వివోఏలు గ్రామ సంఘం లీడర్లు పాల్గొనడం జరిగింది.

## శివ్వంపేట శివారులో గుర్తు తెలియని వ్యక్తి హత్య



**మెదక్ వెలుతురు న్యూస్ :**
మెదక్ జిల్లా శివంపేట మండలం మక్దుంపూర్ గ్రామ శివారులోని తూప్రాన్ నుండి నర్సాపూర్ వెళ్లే రోడ్డు పక్కన సుమారు 100 మీటర్ల దూరంలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి హత్యకు గురైనట్లు తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు. సీఐ మాట్లాడుతూ తూప్రాన్ నుండి నర్సాపూర్ వెళ్లే ప్రధాన రహదారి పై శివ్వంపేట శివారులో సుమారు 20 నుంచి 25 సంవత్సరాల మధ్యలో ఉన్న మగ వ్యక్తిని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తలపైన బండరాయితో కొట్టి చంపినట్లు గుర్తించామని,ఆ వ్యక్తి ముస్లిం వ్యక్తి గా అనుమానం వ్యక్తం చేశారు. ఇట్టి మృతుడి కొద్ది దూరంలో రెండు వెండి చైన్లు మరియు సిల్వర్ కలర్ వాచ్ ఉన్నదని తెలిపారు. ఈ వ్యక్తి ని ఎవరైనా గుర్తుపట్టినచో తూప్రాన్ సెల్ నెంబర్ 8712657927 మరియు శివంపేట ఎస్సై గారికి సెల్ నెంబర్ 8712657930 సంప్రదించాలని మీడియా ద్వారా తెలిపారు.

## వివిఎస్‌కు సిపిఎం నేతల నివాళి

**విజయవాడ,జులై 22( వెలుతురు):**
కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పూర్వ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.ఎస్.అచ్యుతానందన్‌కు నివాళి కార్యక్రమం మంగళవారం విజయవాడలోని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ-సభ్యులు కె లోకనాథం, డి రమాదేవి, పార్టీ పూర్వ కార్యదర్శి పి మధు, ఇతర రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొని నివాళి అర్పించారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## అఖిల పక్షం ఆధ్వర్యంలో రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి కమిటి ఏకగ్రీవ ఎన్నిక.



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 22**
మండల కేంద్రంలో జరిగిన రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్ష సమావేశానికి పోతరాజు శంకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హాజరైన గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు,అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని,అడ్డంకులు రావడం సహజమని, ఆశయం గొప్పదైనప్పుడు ఎలాంటి అడ్డంకులు ఆపలేవని, నియోజకవర్గాన్ని సాధించాలనే ఆకాంక్ష, ఆశయమే ముఖ్యంగా పోరాటాన్ని సాగిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యాన ఏకగ్రీవంగా ఏర్పడిన కమిటీని ప్రకటించారు, అధ్యక్షులుగా నకిరెకంటి మొఘలయ్య, రెబ్బసు రాములు,అధ్యక్షులుగా బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శులుగా కంభంపాటి శ్రీనివాస్ గౌడ్,బండ మధుకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు వీరమల్ల రామనర్సింహ గౌడ్, పరిటాల రవి గౌడ్,పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య,ఉపాధ్యాక్షులుగా తాటిపాముల కృష్ణ గౌడ్, కూనూరు కృష్ణ గౌడ్, యండీ.ఫజల్,బందెల అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్లు గా ఎస్కె చాంద్,ఎర్ర రమేష్ గౌడ్,యాదాసు లక్ష్మణ్, వరికల్లు గోపాల్,సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్తయ్య, జినుకల నాగరాజు,శ్రీరామోజు నర్సింహ్మా చారి,ఏలూరి రవి, గడ్డం యాదగిరి, ప్రచార కార్యదర్శులుగా జెట్టి శివప్రసాద్,నకిరెకంటి గణేష్, వీరమల్ల ముత్తయ్య,సోషల్ మీడియా ఇన్ చార్జ్ గా నోముల శంకర్, ప్రత్యేక హ్వానితులుగా ముక్కాంల దుర్గయ్య, బొక్కమాధవరెడ్డి, కోశాధికారులుగా బొడ్డు శంకరయ్య, నల్లా వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా పెండెం రవీందర్,బొడ్డుపల్లి కాడయ్య,సిల్వేరు తిరుమలేశ్, సిల్వేరు సంజీవ,దండుగుల రాములు,మేడి మల్లేష్, మిర్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద జర్నలిస్టులకు టోల్ టాక్స్ మినహాయింపు కై కలెక్టర్ జిల్లా ఫారెస్ట్ అధికారులకు వినతి పత్రం అందజేసిన టియు డబ్ల్యూజె (ఐజేయు) జర్నలిస్టులు



**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూలై 23:**
నాగర్ కర్నూలు జిల్లా నల్లమల్ల ఫారెస్ట్ పరిధిలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీశైలం రహదారి మన్ననూరు ,దోమల పెంట ప్రధాన చెక్పోస్టులతో పాటు అటవీ ప్రాంతంలో ఉన్న దర్శనీయ స్థలాల వద్ద ఏర్పాటుచేసిన ఫారెస్ట్ చెక్ పోస్ట్ ల వద్ద నాగర్ కర్నూల్ జిల్లా తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా జర్నలిస్టులకు టోల్



టాక్స్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం నాగర్ కర్నూల్ కలెక్టర్ భదావత్ సంతోష్ ,జిల్లా ఫారెస్ట్ అధికారి రోహిత్ గోపిడీలకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన టి యు డబ్ల్యూజేఐజేయు నాల్గవ జిల్లా మహాసభలకు హాజరు కావలసిన కలెక్టర్ ఎస్పీ ఫారెస్ట్ జిల్లా అధికారులు కార్యక్రమానికి హాజరుకానందున నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా ఫారెస్ట్ అధికారులను శాలువాతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెక్ పోస్ట్ ల వద్ద టోల్ టాక్స్ మినహాయింపులకు సంబంధించి సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి విజయకుమార్, కార్యదర్శి సురేష్ కుమార్, సహాయ కార్యదర్శి పి యాదయ్య, ఈసీ మెంబర్లు ప్రసాద్, రమణ కుమార్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్ గౌడ్ ,వెంకటస్వామి, నాగర్ కర్నూల్ ఉపాధ్యక్షుడు జంగిటి రాంప్రకాష్ , పట్టణ అధ్యక్షుడు మల్లేష్ల తోపాటు సీనియర్ రిపోర్టర్లు కందికొండ మోహన్, మాధవరెడ్డి, వినయ్ కుమార్ , తెలకపల్లి మండల శాఖ అధ్యక్షుడు చింత కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి వివిఎస్ అచ్చితానందన్ కు సిపిఎం నివాళి.




**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 22**
కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్టు దిగ్గజం వివిఎస్ అచ్యుతానందన్ మరణించిన సందర్భంగా రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వి ఎస్ చిత్రపటానికి పూలమాలవేసి సిపిఎం నాయకులు జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ దేశంలో ప్రచారంచకమైన పాలనకు కమ్యూనిస్టు ప్రభుత్వాలకు చుక్కాణిగా ఉన్న కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నాయకుల్లో అగ్రగన్యులుగా ఉన్న వివిఎస్ అచ్యుతానందన్ మరణం సిపిఎం ప్రజా పోరాటాలకు తీరని లోటు అని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిపి దేశంలో అనేక ప్రజా పోరాటాలకు సారథ్యం వహించిన వి ఎస్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అచ్యుతానందన్ పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గౌరిగే సోములు,బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,నాయకులు నీల ఐలయ్య, గంటెపాక శివకుమార్, ఎర్ర రవీందర్, మునికుంట్ల లెనిన్, చానకొండ వెంకటేశ్వర్లు, చానకొండ రామచంద్రం, పల్లె సత్యం, గునుగుంట్ల సత్యనారాయణ, పొన్న ఉప్పలయ్య, గుణగంటి మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, తుర్కపల్లి నరేష్, పొట్లచెరు నాగయ్య, నేమానంది లింగయ్య, జల్లెల మల్లేశం, పల్లె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇళ్ల తాళాలు ఇవ్వకుంటే లబ్ధిదారులే ఇళ్లల్లోకి వెళతారు

**- లబ్ధిదారులకు తాళాలు ఇవ్వడంలో ఇంత నిర్లక్ష్యమా....**

**- తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి పై అధికారులు చోరువ తీసుకోవాలి...**

**- సీపీఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్...**



**జహీరాబాద్ వెలుతురు జూలై 22:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని హొతి కె వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల తాళాలు అప్పగింతలో ఇంకా స్పష్టత ఇచ్చేందుకు అధికారులకు ఇన్ని రోజులు పట్టడం సరైనది కాదని, అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం ఇస్తామన్న హామీని వారం రోజులైనా అధికారులు ఇంకా కాలయాపన చేయడం ఏంటని, తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి పై అధికారులు చొరవ తీసుకుని వెంటనే తాళాలు అప్పజెప్పాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ .మహిపాల్ కోరారు. ఈ విషయమై లబ్ధిదారులతో స్థానిక ఆర్డిఓ రాంరెడ్డితో చర్చించిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ వెంటనే తాళాలు అప్పజెప్పాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని లేనిపక్షంలో లబ్ధిదారులే ఇళ్లలోకి వెళ్లే పరిస్థితి వస్తుందని ఆలోపు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే అధికారులు రేపు మాపు అంటూ కాలయాపన చేయడం సరైనది కాదని పేదలు ఇబ్బందులకు గురివుతున్నారని అన్నారు. అతి త్వరలో నిర్ణయం చెబుతామని ఆర్డీఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారు శివకుమార్, మల్లేశం, బక్కన్న, సీపీఎం నాయకులు ముత్తబీర్ ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాగులు,టై,బెల్టుల పంపిణీ



**మునుగోడు, జూలై 22 (వెలుతురు):**
మండలంలోని ఇప్పర్తి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత గోలి లింగస్వామి మంగళవారం ఉచితంగా బ్యాగులు,టై,బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి టి.మల్లేష్ పాల్గొని విద్యార్థులకు బ్యాగులు,టై,బెల్టులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ బంగారంలా ఉండాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలన్నారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. విద్యార్థులకు బ్యాగులు,టై,బెల్టులు ఉచితంగా అందజేసిన గోలి లింగస్వామి ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలివెల, ఇప్పర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,బండేటి నాగేశ్వరరావు,పాఠశాల చైర్మన్ బొజ్జ మల్లేశ్వరి, గ్రామ పెద్దలు భవనం మధుసూదన్ రెడ్డి, బాతరాజు గోవింద్, ఆడెపు రవి,దోటి సైదులు, ఆడెపు నాగరాజు, వరిజాల యాదగిరి, మహేశ్వరం గాలయ్య, ఆడెపు వెంకటేష్, పులకరం సతీష్, పులకరం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## చలో గన్ పార్క్ కార్యక్రమానికి తరలిన ఉద్యమకారులు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 22**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపుమేరకు హైదరాబాదులోని అమరవీరుల స్తూపం వద్ద శాంతియుతమైన నిరసన దీక్ష కార్యక్రమానికి రామన్నపేట మండలానికి చెందిన ఉద్యమకారులు ఎస్కే చాంద్ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు బొడ్డుపల్లి లింగన్న ఉద్యమనాయకులు ఎండి ఇమామ్ సాబ్ ఉద్యమ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చాంద్ సార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యమకారులకు 250 గజాల చదరపు స్థలము, 25 వేల రూపాయల పింఛన్, ఒక గుర్తింపు కార్డు ఇవ్వాలని తెలిపినారు.

## బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**- బిఆర్ఎస్ పార్టీ వైఖరి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్ రాజ్ వైఖరి నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేసిన బిఆర్ఎస్ నాయకులు.**



**వెలుతురు న్యూస్, అచ్చంపేట/అమ్రాబాద్ జూలై 23:**
అమ్రాబాద్ మండలము కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారినీ కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ కండువా లు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కారణం ప్రజాపాలనలో భాగంగా ప్రజలందరికీ సమన్యాయం చేస్తూ అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి పార్టీలోని సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేరిన వారు బాల చంద్రయ్య రాత్లావత్ రవి భూమావత్ రమేష్ గంటల రవి మీరు పార్టీలో చేరి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ సత్తా చాటడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో పరిశుభ్రత.




**రామన్నపేట వెలుతురు న్యూస్ జులై 22**
ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేట నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జగదీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వుప్పల నరసింహారావు, దొడ్డి అశోక్ కుమార్ అధ్యాపకులు వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కిరణ్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్ రావ్, పున్నారావు, జీవి రావు అశోక్, శ్రవణ్, పరశురాములు, ప్రసూన దేవి, నిర్మల, కవిత, రాజేశ్వరి, కరుణ, నాగమణి,మరియు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ అవతారంలో శ్రీ సరస్వతి అమ్మ వారు

**జహీరాబాద్ వెలుతురు జూలై 22:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీలో గల శ్రీ సరస్వతి మందిరంలో అమ్మ వారిని మంగళవారం శాకాంబరీ అవతారంలో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు శాకాంబరీ అవతారంలో నున్న అమ్మ వారిని లలితా సహస్ర నామ పారాయణం, శ్రీ సరస్వతి స్తోత్రములు, అన్నపూర్ణ అష్టకం, హనుమాన్ చాలీసా, కాలభైరవాష్టకం తదితర స్తోత్రాలతో స్తుతించారు. వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అమ్మవారిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బెల్లంపల్లి పట్టణ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ గా, బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22**



ఇటీవల జరిగిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ల బదిలీల్లో భాగంగా, బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేసిన ఎన్, దేవయ్య, బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్లోని తాండూర్ పోలీస్ స్టేషన్కు బదిలీ కాగా, ఆయన స్థానంలో కాగజ్నగర్ నుండి బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు.దఈ సందర్భంగా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడమే తన ముఖ్య ఉద్దేశ్యమని, నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల విక్రయాలను ప్రజల సహకారంతో అరికట్టడానికి ప్రయత్నం చేస్తానని, అసాంఘిక శక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని, శాంతి భద్రతలను కాపాడడంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, నిక్కచ్చిగా విధులను నిర్వహిస్తానని ఆయన అన్నారు.

## మందమర్రి,, శ్రీ రాంపూర్ ఏరియా కార్మికులకు 26 మందికి క్వార్టర్లు కేటాయించాం.

**- మందమరి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్, శ్యామ్ సుందర్.**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22**

సింగరేణి శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలో, పనిచేస్తున్న 26 మంది కార్మికులకు మందమర్రి ఏరియాలో క్వార్టర్లను కేటాయించామని మందమరి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్, శ్యాంసుందర్ తెలిపారు. మంగళవారం మందమర్రి ఏరియ సి.ఈ.ఆర్ క్లబ్ లో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు, క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించగా, కౌన్సిలింగ్ కు మందమర్రి, శ్రీరాంపూర్, ఏరియాలకు 100 క్వాటర్స్ ప్రకటించగా,275 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, సీనియార్టీ ప్రకారం 26 మంది ఎన్,సి,డబ్ల్యూ,ఎ, మందమర్రి, శ్రీరాంపూర్, ఏరియా ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్.ఇ, ఐ.ఇ.డి కిరణ్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్,సీనియర్ పి.ఓ కార్తీక్, రాజలింగు (ఒ.ఎస్), తదితరులు పాల్గొన్నారు. రిటైర్డ్ కార్మికులు మెడికల్ కార్డు ను పునరుద్ధరించుకోండి. సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పర్సనల్ మేనేజ్ శ్యాంసుందర్ తెలిపారు. గత ఏడాది నవంబర్లో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా, మందమర్రి ఏరియాలోని 725 మంది ఇంకా అందజేయలేదని, కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వైద్య సేవలు పొందేందుకు అర్హులవుతారని, సంబంధిత ధ్రువపత్రాలను టైంలో సమర్పించి మెడికల్ కార్డును పునరుద్ధరణ చేయించుకోవాలని ఆయన సూచించారు.

## మహిళలు వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, ఉత్పత్తులను సృష్టిస్తూ, ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలి.

- మున్సిపల్ కమిషనర్ టి, రమేష్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22**

మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ, నూతన ఉత్పత్తులను సృష్టిస్తూ, స్వయం సహాయ సంఘాల సభ్యురాలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ టి, రమేష్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన వస్తువుల ప్రదర్శన మేళాను ప్రారంభించి మాట్లాడారు, వందరోజుల ప్రణాళికలో భాగంగా స్వయం సహాయక సంఘాల గ్రూప్ సభ్యులు, వందరోజుల ప్రణాళిక లో భాగంగా ప్రస్తుతం 50 రోజులు పూర్తి అయ్యాయని, 50 రోజుల్లో వారు తయారు చేసిన ఆహార, వస్త్రాల, రకరకాల ఉత్పత్తులను ప్రదర్శించడం ఎంతో ఆనందంగా ఉందని, స్వయం సమృద్ధి కోసం ఎదగడానికి వందరోజుల ప్రణాళిక కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేస్తూ, వందరోజుల ప్రణాళికను ఉపయోగించుకొని అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్య సభ్యురాలు, టి ఎం సి దుర్గయ్య, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడు యంగలి గోపి గౌడ్ జన్మదినం సందర్భంగా మంత్రుల ఆశీర్వాదం










**హైదరాబాద్, వెలుతురు జూలై 22:**

విద్యార్థి నాయకుడిగా విశేష సేవలందిస్తున్న గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, యువ నాయకుడు యంగలి గోపి గౌడ్ జన్మదినం సందర్భంగా ఆయన రాష్ట్ర మంత్రులు, ప్రాముఖ్యమైన పదవులు లో ఉన్న నాయకులు, బీసీ సామాజిక నేతలు వేర్వేరుగా ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, పశు సంవర్ధక శాఖ మరియు క్రీడా యువజన సేవల శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, మాజీ విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగేందర్ గౌడ్ , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, బీసీ సీనియర్ నాయకులు లాలాపేట లల్లు ముదిరాజ్ మరియు పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ గోపి గౌడ్కు జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా ఆశీర్వాదాలు అందించారు. వీరిలో పలువురు గోపి గౌడ్ యువస్థాయిలోనే ప్రజాసేవకు తీసుకుంటున్న చొరవను, విద్యార్థి ఉద్యమాల పట్ల చూపుతున్న నిబద్ధతను ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రజా పదవుల్లో ఆయన కనబడాలని ఆకాంక్షించారు. యువతకు ప్రేరణగా నిలిచే నాయకత్వ లక్షణాలు గోపి గౌడ్ గారిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని పలువురు నేతలు పేర్కొన్నారు.

# శ్రీరామ్ నగర్...పల్లె రోడ్లకు మోక్షం ఎప్పుడో....?

**- చినుకు పడితే చిత్తడిగా మారుతున్న తర్నికల్ టూ శ్రీరామ్ నగర్ రోడ్డు**

**- రాకపోకలకు ఇబ్బంది పడుతు న్న గ్రామప్రజలు**





**వెలుతురు, కల్వకుర్తి 22 జూలై:**

పల్లె ప్రజలు నిత్యం తమ అవసరా ల కోసం మండల కేంద్రానికి రాకపో కలు సాగించే గ్రామీణ రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మార డంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని తర్నికల్ నుంచి శ్రీరామ్ నగర్ గ్రామ ప్రజలు నియోజకవర్గం, గ్రామపం చాయతీ తర్నికల్ కి రావాలంటే మట్టి రోడ్డే దిక్కు. అది కూడా గుంత ల మయంగా మారడంతో వర్షాలు పడితే నడక నరకయాతంగా మా రుతోంది. ప్రతీ రోజు పాఠశాల, కళా శాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ప్రధానంగా గ్రామ పంచాయతీ అయిన తర్మికల్ కు వెళ్లాలన్న గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతు న్నారు. చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారడంతో తర్నికల్ నుం చి శ్రీరామ్ నగర్ గ్రామానికి వెళ్లాలం టే ద్విచక్ర వాహనదారులు బురద లో జారి కిందకు పడుతున్నారు. శ్రీరామ్ నగర్ నుంచి 5కిలో మీటర్లు వరకు వెళ్లితే అనంతరం తర్నికల్ మీదుగా కల్వకుర్తికి వెళ్లే బీటీ రోడ్డు కలుస్తుంది. గ్రామస్థులు పలు మా ర్లు బీటీ రోడ్డు వేయాలని గత ఎమ్మె ల్యేతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే, అది కారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. గత వర్షాలకు తెగిపో యిన రోడ్డు కల్వర్టులను మాత్రం నిర్మించారే తప్ప.. రోడ్డు వేయకపో వడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా బీటీ రోడ్డు వేసి గ్రామీణ రోడ్లను బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన బాలికల వసతి గృహ విద్యార్థినులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న బి. తరుణి (8వ తరగతి) జ్వరంతో, బి. రేవతి (6వ తరగతి) టాన్సిలైటిస్ తో కూడిన జ్వరం తో బాధపడుతుండగా మాతా శిశు ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వీరితోపాటు మరి కొంత మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగా కలుషిత ఆహారం తినడం వల్ల ఇలా జరిగిందని అవాస్తవాలు ప్రచారం చేసి గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, మీడియా ప్రతినిధులు ప్రజలకు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న వైద్య సేవలను ఎ.టి.డి.ఓ., పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అవాస్తవ, అనాలోచిత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్,సూపరింటెంట్ హరిశ్చంద్రారెడ్డి ,ఆర్. ఎం. ఓ. శ్రీధర్, వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించి, ప్రజలకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. వార్డులు, పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, భోజనశాల, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచి నాణ్యమైన పోషకాహారంతో కూడిన మెనూ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, సకాలంలో వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన పరీక్షలు చేసి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారికి అందుతున్న సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పాఠ్యాంశాల బోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సంసిద్ధం కావాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్





**భోరాజ్ మండలం వెలుతురు జూలై 22:**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సంసిద్ధం కావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, మంగళవారం భోరాజ్ మండల పార్టీ వర్క్ షాప్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పెండల్ వాడకు చెందిన పలువురు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బిజెపి పార్టీలో చేరగా.. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని, గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. గ్రామాలలో బిజెపికి మంచి ఆదరణ ఉందని . ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుంచి పని చేయాలని రాబోవు ఎన్నికల్లో బిజెపికి మంచి అవకాశం ఉందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ దినేష్ మాటోలియా. విజయ్. అశోక్ రెడ్డి.సన్నీ. కరుణాకర్ రెడ్డి. రాందాస్. రమేష్. వెంకన్న. రమేష్. నరేష్ . గంగాధర్. మండల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

## విషాదం నింపిన బోనాల పండగ

**- ఫుడ్ పాయిజన్తో ఒకరు మృతి**

**హైదరాబాద్,జులై 22( వెలుతురు):**

హైదరాబాద్ లో బోనాల పండుగ విషాదం నింపింది. ఒకే కుటుంబానికి చెందిన 8 మందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఎల్బీ నగర్ లో ఈ విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎల్బీ నగర్ లోని చింతల కుంటలోని ఓ ఫ్యామిలీ బోనాల పండుగ సందర్భంగా తెచ్చుకున్న చికెన్ , బోటి కూరను తెల్లవారు జామున తిన్నారు. దీంతో ఒకే కుటుంబంలోని 8 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యులు చింతల కుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబం తిన్న ఆహారం శాంపిల్స్ ల్యాబ్ కు పంపించారు.

# కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఆకర్షితులైతున్న బిఆర్ఎస్ శ్రేణులు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**నాంపల్లి మండలం వెలుతురు జూలై 22:**

మునుగోడు నియోజకవర్గంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసే అభివృద్ధి కార్యక్రమాలు వినూత్న కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు మొదలయ్యాయి... నాంపల్లి మండలం జాన్ తండాకు చెందిన 50 మంది బిఆర్ఎస్ శ్రేణులు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు... ప్రతి ఒక్కరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు రాజ్ గోపాల్ రెడ్డి మీరు చేస్తున్న అభివృద్ధి, మీరు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు చూసి ఆకర్షితులమై మీతో కలిసి నడవాలని నిర్ణయించుకొని పార్టీలోకి వచ్చామని తెలిపారు నూతనంగా పార్టీలో చేరిన శ్రేణులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరేసి క్లీన్ స్విఫ్ చేసి అభివృద్ధి చేసుకోవాలని నూతనంగా జాయిన్ అయిన శ్రేణులకు పిలుపునిచ్చారు రాజ్ గోపాల్ రెడ్డి ఈ చేరికల కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ఎరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ సర్పంచులు రవి నాయక్, జమ్లా నాయక్, మలిగిరెడ్డి చంద్రారెడ్డిలు మరియు నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# తిరుమలలో కొత్త శ్రీవాణి కౌంటర్

- లాంఛనంగా ప్రారంభించిన టిటిడి



**తిరుమల,జులై 22( వెలుతురు):**

తిరుమలలో నూతన శ్రీవాణి దర్శన టికెట్ల జారీ కేంద్రం ప్రారంభమైంది. అన్నమయ్య భవనం ఎదురుగా టికెట్ల కేంద్రాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు ప్రారంభించారు. శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు ఉదయం 5 గంటల నుంచే క్యూలైన్లలో నిలబడుతున్నారని బీఆర్ నాయుడు అన్నారు. ఈ నేపథ్యంలో సులభతరంగా టికెట్లు జారీ చేసేందుకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో రూ.60లక్షల వ్యయంతో నూతన కౌంటర్లను నిర్మించినట్లు చెప్పారు. బుధవారం నుంచే ఈ కౌంటర్ల ద్వారా టికెట్ల పంపిణీ ప్రారంభమవుతుందని.. భక్తులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు జెఇవో ఆఫీస్ పక్కన కౌంటర్ ఉండేది. అనంతరం హెచ్‌వీసీ, ఏఎన్సీ ప్రాంతాల్లో భక్తుల సౌలభ్యం కోసం నూతనంగా ఆధునీకరించిన ఉప విచారణ కార్యాలయాలను తితిదే ఛైర్మన్ ప్రారంభించారు. భక్తుల కోసం ఏర్పాటు- చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తితిదే బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్ల, జంగా కృష్ణమూర్తి, భానుప్రకాశ్‌రెడ్డి, శాంతారామ్, నరేశ్, సదాశివరావు, నర్సిరెడ్డి, జానకీదేవి, తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్యచౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జైలులో మిధున్ రెడ్డికి సకల సౌకర్యాలు

- ఆదేశ్యాలు జారీ చేసిన ఎసిబి కోర్టు
- మద్యం నిందితుల రిమాండ్ పొడిగింపు



**విజయవాడ,జులై 22( వెలుతురు):**


మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి పిటిషన్‌పై విజయవాడలోని ఏసీబీ కోర్టు విచారణ జరిపి ఆదేశాలు జారీ చేసింది. జైలులో ప్రత్యేక వసతులకు కోర్టు అనుమతి ఇచ్చింది. మంచం, దుప్పటి, దిండు, వాటర్ బాటిల్స్, కూలర్, పేపర్-పెన్ను, టేబుల్, ప్రొవిజన్ ఉంటే టీవీ అనుమతించాలని కోర్టు పేర్కొంది. పేపర్, వాటర్ బాటిల్స్, ఆహారం ఖర్చును మిథున్‌రెడ్డి భరించాలని స్పష్టం చేసింది. బయటి ఆహారం తీసుకువస్తే అండర్ టేకింగ్ లెటర్ ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జైలులో ఉన్న వైద్య వసతి కల్పించాలని.. అవసరమైతే జైలు బయట వైద్య సౌకర్యం కల్పించాలని సూచించింది. న్యాయవాదులకు వారంలో మూడుసార్లు, బంధువులకు వారంలో రెండు సార్లు ములాఖత్‌లకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఇదిలావుంటే మద్యం కుంభకోణం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఆగస్టు 1 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో 11 మంది నిందితులకు రిమాండ్ ముగియడంతో సిట్ అధికారులు మంగళవారం కోర్టులో హాజరుపర్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నిందితులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, గోవిందప్ప బాలాజీ, ధనుంజయరెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి సహా 11 మందికి రిమాండ్‌ను పొడిగించింది.

# విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి
- కోర్టు తీర్పుతో సంబంధం లేకుండా సాదాబైనమా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి సిద్ధం చేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 22**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, కొండా సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, సి. సి. ఎల్. ఎ. అధికారి లోకేష్ కుమార్ లతో కలిసి వసతి గృహాలు, గురుకులాల తనిఖీలు, విద్యార్థుల ఆరోగ్యం, మెనూ అమలు, పారిశుధ్యం, వసతి గృహాల తనిఖీలు, జిల్లా, మండల స్థాయి గురుకుల పాఠశాల స్థాయి కమిటీలు సందర్శించడం, భూ భారతి చట్టంలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదాబైనమాల దరఖాస్తుల పరిశీలన - కోర్టు తీర్పు ఆధారంగా దరఖాస్తుల పరిష్కారం, అర్హులైన వారు ప్రభుత్వ భూములలో వ్యవసాయం చేసుకుంటున్న వారి వివరాలు సేకరణ, విరాసత్, పేర్లు మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్లు, భూ విస్తీర్ణంలో తేడాలపై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్ల పనుల వేగవంతం, అవసరమైన ఇసుకను లబ్ధిదారులకు సరఫరాపై చర్యలు, రెండు పడక గదుల ఇండ్ల పనులలో పెండింగ్ పనులను పూర్తి చేయడం - అర్హులైన వారిని ఎంపిక చేయడం, వనమహోత్సవం - 2025 కార్యక్రమంలో భాగంగా నిర్దేశిత లక్ష్యాల సాధన, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లేబరేటరీల ఏర్పాటు, సి. ఎం. ఆర్. డెలివరీ వేగవంతం, రైస్ మిల్లుల తనిఖీలు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు, దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తు కార్యచరణపై వివరించాలని తెలిపారు. మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి విద్యాసంస్థలను పరిశీలించి పారిశుధ్యం, వంటశాలలు, పరిసరాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో కార్పొరేట్ కు దీటుగా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని, సంబంధిత అధికారులు తమ పరిధిలోని విద్యా సంస్థలను సందర్శించి అవసరమైన సౌకర్యాలు సమకూర్చే విధంగా



చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆగస్టు 15వ తేదీ నాటికి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై సామాన్యులు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 65 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ప్రధానంగా సాదాబైనమా, సర్వే నెంబర్ మిస్సింగ్, అసైన్డ్ ల్యాండ్, ల్యాండ్ రెగ్యులరైజేషన్, సక్సెషన్ కు సంబంధించి 6 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వీటిని 4 విభాగాలుగా విభజించి ప్రతి దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాదాబైనమా అంశం కోర్టు పరిధిలో ఉందని, కోర్టు తీర్పు కోసం వేచి చూడకుండా దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం కోసం సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అసైన్డ్ ల్యాండ్, లబ్ధిదారుల వివరాలను ఈ నెల 30వ తేదీలోగా ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. దరఖాస్తుల తిరస్కరణకు కారణాలను లిఖితపూర్వకంగా దరఖాస్తుదారునికి తెలియజేయాలని, ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పాలన అధికారులకు, జె.ఎన్.టి.యు. ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు పరీక్ష నిర్వహిస్తున్నామని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేర్చడం జరుగుతుందని, ఇందులో భాగంగా అర్హత గల లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ సంబంధిత సామాగ్రి ధరలు, చెల్లింపులు, ఇసుక, సిమెంట్, స్టీల్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధరల నియంత్రణ కమిటీ చురుగ్గా పని చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం అవసరమైన ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని, లబ్ధిదారులపై రవాణా భారం పడకుండా వీలైనంత దగ్గరలో ఇసుక అందే విధంగా చూడాలని తెలిపారు. జాబితాలతో సంబంధం లేకుండా నిరుపేదలైతే అర్హత మేరకు ఇల్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్లకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని తెలిపారు.

వనమహోత్సవంలో భాగంగా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలు నాటాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ సాగుకు అవసరమైన సౌకర్యాలు రైతులకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో 100 శాతం అడ్మిషన్లను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ అందించే దిశగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. మహాలక్ష్మి



పథకం ద్వారా మహిళలకు రాష్ట్రమంతా ఆర్.టి.సి. బస్సులలో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, 200 కోట్ల మంది మహిళలు ప్రయాణించిన సందర్భంగా 97 డిపోలు, 321 బస్ స్టేషన్లలో వేడుకలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా సహాయ ఉపకరణాలను పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య లతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు తమ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత తనిఖీలు చేపట్టి విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తీసుకోవాలని తెలిపారు. మెనూ ప్రకారం అందించే విధంగా తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులు ఆహారం తయారీలో వినియోగించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేయాలని, ఇసుక కొరత లేకుండా అధికారుల సమన్వయంతో అర్హులైన లబ్దిదారులకు ఉచితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ భారతి చట్టంలో వివిధ రకాలైన సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని, మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. సి.ఎం.ఆర్. డెలివరీ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఈనెల 25 నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు జిల్లాలో అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పిల్లలు నిర్లక్ష్యం చేసే పెద్దల తరపున నిలబడుతూన్న సీనియర్ సిటిజెన్

- అనుభవాలను భావితరాలకు ఉపయోగపడే విధంగా వారి రచనలను అనుభవాలను ప్రోత్సహిస్తున్న టస్కాకు అభినందనలు
- పెద్దవారి పట్ల సహనంగా ఉంటూ తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని ఈతరం యువతను కోరిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**

హిమాయత్ నగర్ డివిజన్లో మేల్కోటి పార్క్ విట్టల్వాడి లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (%ూూాజూా%) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారిని పిలవడం జరిగింది, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఉద్దేశించి మాట్లాడుతూ 60 సంవత్సరాల వయసు నుంచి 80 సంవత్సరాల వయసు వరకు ఉన్న అనుభవజ్ఞులైన ఎంతోమంది తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ గా ఏర్పడుతూ ఆ వయసులో వారికి ఏర్పడే న్యాయ



సంబంధమైన విషయాలపై అవగాహన ఏర్పరుస్తూ పిల్లలు నిర్లక్ష్యం చేసే పెద్దల తరపున నిలబడుతూ సీనియర్ సిటిజెన్ యొక్క అనుభవాలను భావితరాలకు ఉపయోగపడే విధంగా వారి రచనలను అనుభవాలను ప్రోత్సహిస్తున్న టస్కాకు అభినందనలు తెలియజేస్తూ పెద్దవారికి ఆ వయసులో ప్రేమ ఆప్యాయతలను పెద్దవారిపట్ల సహనంగా ఉంటూ తమ పిల్లలకు ఆదర్శంగా నిలవాలని ఈ తరం యువతను కోరడం జరిగింది అలాగే పెద్దలు కూడా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ ఇంతకాలం తమ కుటుంబం కోసం తమ పిల్లల కోసం గడిపిన జీవితాన్ని ఇప్పటి నుంచి సమాజ హితం కోసం తమ జీవితంలో ఎదురైన సమస్యల నుండి తమ తాము నేర్చుకున్న వ్యక్తిగత గుణపాటాలను భావితేరాలకు తెలియజేస్తూ తమకంటూ మంచివపకాలను ఏర్పరచుకొని సంతోషంగా గడపాలని కోరారు మెల్కోటి పార్కు పార్కింగ్ ఏరియా నందుగల స్థలంని సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ గా మార్చడానికి ఐఏఎస్ ఆఫీసర్ షఫీ ని కోరానని దాన్ని మేయర్ గద్వాల విజయలక్ష్మి కి మరియు నగర ఇన్చార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి తీసుకువెళ్లి సీనియర్ సిటిజన్స్ కి డేకేర్ సెంటర్ గా మార్చడానికి ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ నరసింహారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు, సత్యనారాయణ చౌదరి అరుణ్ కుమార్, కృష్ణారెడ్డి, కృపానంద్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ లేదు

# బీజేపీ అంటేనే రిజర్వేషన్లకు వ్యతిరేకం

## రాంచందర్‌రావు వ్యాఖ్యలపై మండిపడ్డ ఇందిరాశోభన్

**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**

బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదని మండిపడ్డారు కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్. బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు ఢిల్లీ వేదికగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదనడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. బీజేపీ అంటేనే రిజర్వేషన్లకు వ్యతిరేకమని, బీసీ రిజర్వేషన్ల మాట వచ్చినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ అధినాయకుని నుంచి బీజేపీ క్షేత్ర స్థాయి నాయకుల వరకు విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. ఓబీసీ ప్రధాని మంత్రి అని చెప్పుకునే నరేంద్ర మోదీ నుంచి కూడా ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరమన్నారు. తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చాలని జంతర్‌మంతర్ వద్ద అఖిలపక్షంతో ధర్నా చేసినా దిక్కులేదని ఇందిరాశోభన్ ఆవేదన వ్యక్త చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి మనసా, వాచే, కర్మేనా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన



బిల్లును దగ్గర పెట్టుకుని కేంద్రం తాత్సారం చేస్తుందన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సాక్షిగా తెలంగాణలో ఉన్న ఓబీసీ మోడల్ దేశవ్యాప్తంగా ఉందని, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని గొంగెత్తి చాటినా కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. బీజేపీ అంటే రిజర్వేషన్లకు విరుద్ధమని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చి గవర్నర్‌కు పంపారన్నారు. 2018 గ్రామ పంచాయతీ చట్టాన్ని సవరణ చేసి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రయత్నం చేస్తుంటే.. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కూడా ఎక్కడ కాంగ్రెస్‌కు రిజర్వేషన్లతో క్రెడిట్ వస్తుందోనని ఆర్డినెన్స్‌ను తప్పుపడుతున్నారన్నారు. బహుజనులకు రాజకీయ అవకాశాలు చట్టబద్ధంగా కల్పిస్తే, రాంచందర్‌రావుకు వచ్చిన నష్టమేంటో అర్థం కావట్లేదన్నారు ఇందిరాశోభన్. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీలను కాదని.. మీకు అధ్యక్ష పదవి కట్టబెట్టినప్పుడే బీసీల పట్ల బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమైందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లో ఉన్న బీసీ నాయకుల్లారా ఇకనైనా మీరు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఇందిరాశోభన్ సూచించారు.

## దళిత యువకుడు సుబ్రమణ్యం హత్య కేసు

**- తదుపరి విచారణకు ఎస్సీఎస్టీ కోర్టు అనుమతి**



**రాజమహేంద్రవరం,జులై 22( వెలుతురు):**

వైకాపా ప్రభుత్వ హయాంలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రమణ్యం కేసులో కదలిక వచ్చింది. అప్పట్లో ఈ హత్య సంచలనం రేపింది. వైకాపా నేత అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తదుపరి విచారణకు రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2022 మే 19న కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన వైకాపా నేత అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు-ంబం కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక బాధిత కుటు-ంబానికి పరిహారం అందజేయడంతో పాటు- న్యాయ సలహాలకు ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావును నియమించారు.

## బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

**- ఎమ్మెల్సీ కవిత విమర్శలు**



**హైదరాబాద్,జులై 22( వెలుతురు):**


బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు . తెలంగాణలో బీజేపీకి ఓట్లు-రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో కెవిట్ పిటీ-షన్ వేసి, రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చి, చట్టబద్ధత కల్పించాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## మద్యం పేరుతో కోట్లు వెనకేసుకుంటున్నారు

**- టిడిపి,జనసేన నేతలకు మద్యం దుకాణాల కేటాయింపు**

**- వైకాపా హయాంలో ఇలాంటి దోపిడీ జరగలేదు: భూమన**

**తిరుపతి,జులై 22( వెలుతురు):**



మద్యం కుంభకోణం పేరుతో అక్రమ అరెస్టులకు కూటమి ప్రభుత్వం పాల్పడుతోందని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మీదా ఏ సెక్షన్ లు అయితే పెట్టారో వాటినే వైసిపి నేతలపై పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మద్యం స్కాం ఎక్కడ బయట పడుతుందనే భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సూమారు 4 వేల మద్యం షాపులను టీడీపీ, జనసేన పార్టీ నేతలకు ఇచ్చారు.. నెలకు రూ. 3 వేల కోట్లను కూటమి ప్రభుత్వ బిగ్ బాస్ లకు మూడుపులు చేరుతున్నాయి.. 14 శాతం కమిషన్ పెంచి షాపుల నుంచి 8 వేల కోట్ల రూపాయలు సేకరించి మూడుపులు రూపంలో ప్రభుత్వ బిగ్ బాస్ కు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి బాటిల్ కు 10 నుంచి 20 రూపాయల వరకు అధికంగా అమ్ముకుంటూ డబ్బుల దాచుకుంటున్నారని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అయితే, ఏ మద్యం తాగినా ఆరోగ్యానికి హానికరమే.. ప్రభుత్వం అమ్ముతున్న రూ. 99లకే చీప్ లిక్కర్ బాటిల్ తో తీవ్రమైన అనారోగ్యాలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే భూమన అన్నారు. రాష్ట్రంలో మద్యం ఎరులా పారుతున్న ప్రభుత్వానికి మాత్రం ఆదాయం రాలేదు.. ఆ ఆదాయన్ని బిగ్ బాస్ జేబులో వేసుకుంటున్నారు.. వైసీపీ ప్రభుత్వం హయంలో మద్యం పాలసీతో ప్రజలకు ఎంతో మేలు జరిగింది.. వైసీపీ హయంలో ఏ ఒక్క తాగుబోతు ప్రజలకు ఇబ్బంది కలిగించలేదు.. కూటమి ప్రభుత్వంలో ఏకంగా తిరుమలలోనే మద్యం తాగుతున్నారుని ఆరోపించారు. వైసీపీ హయంలో మద్యంలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు అని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు.

## కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది..

**- కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది ఈరోజు నూతన రేషన్ కార్డు ఇచ్చింది**

**- దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ..**

**- కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు నిజమైన న్యాయం**

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్ వెలుతురు జూలై 22:**

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణంలోని బీఆర్కే కన్వేన్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజ్ గోపాల్ రెడ్డి చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను స్వయంగా అందచేసిన రాజ్ గోపాల్ రెడ్డి గారు...



### కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్....

కొత్త రేషన్ కార్డుల కోసం ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నారు కులాలకు అతీతంగా పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించడం చాలా సంతోషంగా ఉంది గత పది సంవత్సరాలుగా చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూనే.. నిరుపేదలకు ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో రేషన్ ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళుందని, ప్రభుత్వ ఖర్చు చేసే ప్రతి పైసా నిజమైన పేదవాడికి ఉపయోగకరంగా ఉండాలని సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది.

కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నాం అర్హులైన ఒక్క పేదవాడికి కూడా అన్యాయం జరగొద్దు రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నామో ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తున్నామో.. రాబోయే కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇప్పిస్తా... ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పెన్షన్లు ఇప్పిస్తా తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వాళ్లకి 10 సంవత్సరాలలో నిరాశే మిగిలింది.. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండ నెరవేరుస్తాం పదేళ్ల అధికారంలో ఉన్న ఇల్లులు ఇవ్వలేదు రేషన్ కార్డులు ఇవ్వలేదు, మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వలేదు... దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ.. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు నిజమైన న్యాయం మీ ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీ పైన ఉండాలి.. మీ జీవితంలో మార్పు తీసుకొస్తుంది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది తెలంగాణ ఇచ్చింది.. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది ఈరోజు నూతన రేషన్ కార్డు ఇచ్చింది..

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కామెంట్స్...

గత ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు... కనీసం రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు కూడా యాడ్ చేయలేదు కానీ ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన రేషన్ కార్డులు అందించడం అభినందనీయం పేద ప్రజలకు సన్నబియ్యం అందించడం మంచి పరిణామం గత ప్రభుత్వ మాదిరిగా కక్షపూరితంగా కాకుండా ఈ ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని అధికారులు కోరుతున్నా.. ఇండ్ల విషయంలో కానీ రేషన్ కార్డుల విషయంలో కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించింది పెద్దలు రాజ్ గోపాల్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని అధికారులకు చెప్పడం హర్షించనీయ పరిణామం ఎమ్మెల్యే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల్లో ముందుకెళుతున్నారు

## తెలంగాణ రాష్ట్ర హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కార్యవర్గం నియామకం...

**కూకట్ పల్లి జూలై 22 వెలుతురు:**





సెంట్రల్ జాయింట్ సెక్రటరీ మిస్టర్ అతుల్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. ఎన్నికల నిర్వహణ బాధ్యతను నిర్వాహకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. మహామన మదన్మోహన్ మాల్వి 1928లో భారత దేశంలోని పేద వెనుకబడిన పిల్లలకు స్కౌటింగ్ అర్హత కల్పించాలని సంకల్పంతో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ప్రారంభించారు. అప్పట్లో అది ఒక సాధారణ సంఘంగా కొనసాగుతున్నా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ అధికారిక గుర్తింపు పొందిన సంఘంగా అభివృద్ధి చెందింది. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ సంస్థలు మిస్టర్ బద్రీనాథ్ రీజనల్ ఆర్గనైజింగ్ కమిషనర్ అనే కీలక పదవికి నియమితులయ్యారు. ఈ నియామకంతో ఆయనకు తూర్పు తీర రాష్ట్రాలైన తమిళనాడు, పాండిచ్చేరి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో స్కౌటింగ్ కార్యకలాపాల సమన్వయ బాధ్యతలు అప్పగించబడ్డాయి. తన దీర్ఘ అనుభవం పరిపక్వతతో మిస్టర్ బద్రీనాథ్ స్కౌటింగ్ ఉద్యమానికి కొత్త ఊపును తీసుకు వస్తారని సంస్థ నమ్మకం వ్యక్తం చేసింది. ఈ ప్రాంతాలలో యువత సామాజిక సేవ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొనేలా ఆయన ప్రణాళికలు రూపొందించనున్నారని తెలియజేశారు. ఆయన నాయకత్వంలో హిందుస్థాన్ స్కౌటింగ్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు మరింత విస్తరించి సమాజంపై సానుకూల ప్రభావం చూపుతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం యొక్క పరిపాలన వ్యవహారాల్లో డాక్టర్ ప్రవీణ్ ను స్టేట్ చీఫ్ కమిషనర్ గా, డాక్టర్ సురేష్ ను స్టేట్ సెక్రటరీగా అధికారికంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇద్దరూ తమ అనుభవంతో సంస్థకు మరింత బలాన్ని చేకూర్చుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో కేంద్రస్థాయిని ప్రతినిధించే బాధ్యతలతో మిస్టర్ మహేందర్ నాయక్ ని నోడల్ అధికారిగా ఎన్నుకోవడం జరిగింది. ఆయన తన గత అనుభవం సంకల్పం సమర్థతను పరిగణలోకి తీసుకొని ఈ పదవికి ఎంపిక చేశారు. ముందున్న కార్యక్రమాల సమన్వయం, కేంద్ర, ప్రాంతీయ విభాగాల మధ్య సమర్థవంతమైన సమాచార ప్రవాహం పర్యవేక్షణ బాధ్యతలు ఈ నూతన నియామకంతో మరింత బలపడనున్నాయి.

## పి-4పై ఎపిలో సర్వేకు సిద్ధం

**- 12 ప్రశ్నలతో వివరాల సేకరణ**



**అమరావతి, జులై 22( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పి-4 కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం అవుతుంది. గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే జరగనుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయనున్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్ ఉంది. కారు ఉందా, బైక్, టీవీ, ఫ్రిజ్, భూమి ఉన్నాయా అనే ప్రశ్నలు సర్వేలో అడగనున్నారు. అలాగే, ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే చేస్తుంది. భవిష్యత్ లో ఉద్యోగం కావాలా, బ్యాంక్ లోన్ కావాలా లేదా బిజినెస్ పెట్టుకుంటారా అంటూ ఇలా వివిధ ప్రశ్నలపై సర్వే చేయనున్నారు. వ్యవసాయ రుణాలు, ఆదాయ అభివృద్ధి కోసం ఏం కావాలి అనే అంశంపై కూడా ప్రశ్నించనున్నారు. వచ్చే నెల 5వ తేదీ వరకు సర్వే నిర్వహించనున్న ప్రభుత్వం.. ఆగస్ట్ 15వ తేదీ వరకు బంగారు కుటుంబాల వివరాలను ఏపీ ప్రభుత్వం ప్రకటించనుంది.

## ఘనంగా డా.దాశరథి కృష్ణమాచార్య జయంతి ఉత్సవాలు సాహితీ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం

అన్నవరం దేవేందర్ కు దాశరథి అవార్డును అందజేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు.



**హైదరాబాద్ వెలుతురు జూలై 22:**

డా,, దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు సాయిదీప్ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం మంగళవారం రోజున రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది. దాశరథి శత జయంతి సందర్భంగా అన్నవరం దేవేందర్ కు దాశరథి అవార్డును మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న కవులు, రచయితలు అందే శ్రీ, జయరాజ్ ,యాకూబ్ సాంస్కృతిక శాఖ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ప్రముఖ కవి డా,, దాశరథి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాల సందర్భంగా వారికి ఘన నివాళులు గత సంవత్సరం జూకంటి జగన్నాథం ఈ సంవత్సరం అన్నవరం దేవేందర్ గారికి దాశరథి అవార్డు ఇచ్చుకుని గౌరవించుకున్నాం దాశరథి అవార్డు పొందిన అన్నవరం దేవేందర్ గారికి శుభాకాంక్షలు గ్రామీణ జీవనం, పల్లె భాష, శ్రమైక జీవన సౌందర్యం అట్టడుగు వర్గాలు తెలంగాణ ఉద్యమం ఆయన కవిత వస్తువులుగా ఉన్నాయి దాశరథి కృష్ణమాచార్య గురించి ఎన్నో చదివాం.. అణిచివేత కు ,నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి 2009- 14 మధ్య పార్లమెంట్ లో తెలంగాణ ఉద్యమంలో దాశరథి గారి మాటలు మాకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి 1944 లో ఒక కవి సమ్మేళనం జరిగితే దానిని జరగవద్దని నిజాం నిరంకుశత్వంగా వ్యవహరిస్తే అక్కడే కవి సమ్మేళనం నిర్వహించిన వ్యక్తి అన్నవరం దేవేందర్ లాంటి వేల మంది కవులు దాశరథి లాంటి రచనలు చదివి కవులు అయ్యారు అన్నవరం దేవేందర్ నేను కరీంనగర్ లో ఎస్ ఆర్ ఆర్ లో డిగ్రీ చదివినప్పటి నుండి చూస్తున్న నేను డిగ్రీ కాలేజీ అధ్యక్షుడు గా , మార్క్ ఫేడ్ చైర్మన్ గా ఎంపీగా , ఎమ్మెల్యే మంత్రి గా ఆయన అభిమానించి ప్రోత్సహించిన వ్యక్తిగా అన్నవరం దేవేందర్ గారికి శుభాకాంక్షలు.. చారిత్రాత్మక వృతి పరంగా రచయితగా మీకు దాశరథి అవార్డు రావడం అభినందనీయం మీ రచనలు రాబోయే తరానికి యువతకు ఎంతగానో ఉపయోగపడతాయి.. పర్యావరణం,ప్లాస్టిక్ నిర్మూలన , భూతాపం తదితర వాటిపై మీ రచనలు ఉండాలని కోరుకుంటునన్నారు.



## ఎన్టీఆర్ కోసం కథ సిద్ధం చేస్తున్న బాబీ



టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది. ఇప్పుడు అంతే స్థాయి హై యాక్షన్ తో పవర్ఫుల్ స్టోరీ రాస్తున్నాడట బాబీ. గతంలో వీరి కంబోలో వచ్చిన జై లవ కుశ సూపర్ హిట్ గా నిలిచింది. వరుస సినిమాలను లైన్ లో పెట్టిన బాబీతో సినిమాను ఎప్పుడు చేస్తాడనేది ఇప్పుడు చర్చ.




## హరిహరవీరమల్లు బుకింగ్స్ ఓపెన్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు శుభవార్త.ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఏపీలో టికెట్ బుకింగ్స్ మొదలవ్వగా.. తాజాగా తెలంగాణలో కూడా అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా టికెట్లు అందుబాటులో ఉన్నాయి. బుక్‌మైషోలో కూడా బుకింగ్స్ ఓపెన్ అవుతాయని చిత్రయూనిట్ తెలిపింది.

## హరిహరవీరమల్లు హీరోలు ఆ ఇద్దరే

### మనసు విప్పిన దర్శకుడు క్రిష్



ఇద్దరు లెజెండ్స్ వల్లే 'హరి హర వీరమల్లు' సాధ్యమైందని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నార . ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన స్థానంలో జ్యోతికృష్ణ దీన్ని పూర్తి చేశారు. తాజాగా దీనిపై క్రిష్ మౌనం వీడారు. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ వీరమల్లు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. నిశ్శబ్దంగా కాకుండా ఓ గొప్ప ఆశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకురానున్నాడు. ఈ చిత్రం ఇద్దరి లెజెండ్స్ వల్లే సాధ్యమైంది. వారు సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. వారిలో ఒకరు పవన్ కళ్యాణ్..మరొకరు నిర్మాత ఎఎం రత్నం అని అన్నారు. అసాధారణ శక్తికి రూపం వస్తే అది పవన్ అవుతుంది. ఆయన నిత్యం రగిలే అగ్నికణం. ఎందరికో ఆదర్శం. 'హరి హర వీరమల్లు'కు ప్రాణం పోసింది ఆయనే. ఆయన ఈ చిత్రానికి వెన్నెముక వంటి వారు.దఇక మరో వ్యక్తి నిర్మాత ఏఎం రత్నం.. భారతీయ సినీ రంగంలో తనకంటూ గొప్ప అనుభవాలను పోగేసుకున్న శిల్పి. ఎంతో విశ్వాసంతో దీన్ని నిర్మించారు. ఇలాంటి సామర్థం, పట్టుదల చాలా అరుదుగా ఉంటాయి. ఆయన అచంచలమైన నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. నాకెంతో ఉత్సాహాన్నిచ్చిన ప్రాజెక్ట్‌లలో ఈ సినిమా ఒకటి. ఎన్నో జ్ఞాపకాలను ఇచ్చింది. దర్శకుడిగా మాత్రమే కాకుండా.. ఈ సినిమా కథను రూపొందించడంలోనూ ఎన్నో విషయాలు తెలుసుకున్నాను అని క్రిష్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.



## పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్


'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు- సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ-వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

### శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

పవన్ కళ్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది. గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.




## రామాయణ సినీ పరిశ్రమను మలుపు తిప్పుతుంది

### దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసం

బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న 'రామాయణ' ఇండస్ట్రీని ఒక మలుపు తిప్పుతుందని దర్శకుడు అశ్విన్ కుమార్ విశ్వాసంగా ఉన్నారు. ఆయన దర్శకత్వం వహించిన 'మహావతార్: నరసింహ' జులై 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మైథలాజికల్ సినిమాల గురించి మాట్లాడారు. ఆదిపురుష్' వైఫల్యానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. దీన్ని నేను ఇప్పుడు మళ్లీ వివరించలేను. అయితే దానినుంచి ఇండస్ట్రీ ఎన్నో పాఠాలు నేర్చుకుంది. అదే ముగింపు కాదు. ఇలాంటి గొప్ప కథలను ఎన్నిసార్లు రూపొందించినా ప్రేక్షకులు ఆసక్తిగానే చూస్తారు. ఇప్పుడు ఇదే కథపై బాలీవుడ్‌లో రామాయణ వస్తుంది. అందరి ఆశలు ఈ చిత్రం పైనే ఉన్నాయి. అది ఇండస్ట్రీలో చరిత్ర సృష్టిస్తుందనే నమ్మకం నాకు ఉంది. సినిమాకు బడ్జెట్ మాత్రమే ప్రామాణికం కాదు. కథను ఎలా చూపిస్తామనేది ముఖ్యం. 'మహావతార్: నరసింహ' ముఖ్య ఉద్దేశం అదే. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభవాన్ని పంచుతుంది. పురాణాల ఆధారంగా తెరకెక్కించే కథలకు త్వరలోనే డిమాండ్ ఏర్పడనుంది' అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో భాగంగా ఏడు సినిమాలను అందించనున్న విషయం తెలిసిందే. విష్ణుమూర్తి పది అవతారాలపై సినిమాలను నిర్మించనుంది. దీనిలో భాగంగానే రానున్న మొదటి చిత్రమే 'మహావతార్: నరసింహ'. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ విడుదల కానుంది.



## కోపాన్ని వదిలేయమన్న రజనీ

### - మోహన్ బాబు

రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది. నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది. 50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.

## క్వార్జ్ కేసులో అక్రమాల పుట్ట

**- మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ హస్తం**



**నెల్లూరు,జులై 22( వెలుతురు):**

క్వార్ట్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు ఉచ్చు బిగుస్తోంది. విచారణలో వైసీపీ ముఖ్య నేతల భాగోతాలు బయటకొస్తున్నాయి. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ భారీ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. మాజీ మంత్రులు అనిల్ కుమార్, కాకాణి గోవర్ధన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో క్వార్ట్జ్ కుంభకోణంలో కీలక వ్యవహారాలని శ్రీకాంత్‌రెడ్డి చెప్పినట్లు– సమాచారం. గూడూరు, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి ప్రాంతాల్లో అనిల్ కుమార్ బ్యాచ్ వేల కోట్ల రూపాయల్లో మామూళ్ల వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. అనుమతులు లేకపోయిన టన్ను క్వార్ట్జ్‌కి రూ.7 వేల నుంచి రూ.10వేలు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇలా సంపాదించిన అక్రమ సొమ్ముతో మాజీ మంత్రి అనిల్ కుమార్ భాగస్వామ్యంతో పలుచోట్ల స్థిరాస్థి వ్యాపారాలు నిర్వహించాడు శ్రీకాంత్ రెడ్డి. క్వార్ట్జ్ అక్రమ సొమ్ముతో భారీగా భూములు కొనుగోలు చేసి వెంచర్లు, ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు– అధికారులు గుర్తించారు. గూడూరు, చెన్నూరు రోడ్డులో వంద ఎకరాల భూమిలో గ్రీన్ మెడోస్ పేరుతో రియల్ వెంచర్ ఏర్పాటు చేశారు. అలాగే నాయుడుపేట హైవే వెంట 50 ఎకరాల్లో స్వర్ణముఖి స్మార్ట్ సిటీ– పేరుతో రియల్ వెంచర్‌కి తెరదీశారు. హైదరాబాద్‌లోని మణికొండ అల్కాపురి వద్ద హెవెన్లీ హోమ్స్ పేరుతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అలాగే తుర్కయాంజల్ వద్ద గ్రీన్ మెడోస్ హౌసింగ్ కనస్ట్రక్షన్స్ పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు– పోలీసుల విచారణలో తేలింది.

## పక్కాగా ఫసల్ బీమా యోజన అమలు

**- పార్లమెంటులో ఈ అంశాన్ని ప్రస్తావించా**

**- ఢిల్లీలో టిడిపి కార్యాలయ నిర్మాణం కోసం కృషి**

**- టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు**



**న్యూఢిల్లీ,జులై 22( వెలుతురు):**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు తీరుపై పార్లమెంట్‌లో ప్రస్తావించానని టిడిపి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ప్రతి పంటకు బీమా ఉండాలని, పంట నష్టం జరగకుండా చూడాలని కోరామని అన్నారు. వైసీపీ రైతు ప్రభుత్వమని చెప్పింది.. కానీ పూర్తిగా రైతులను మోసం చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం ఢిల్లీలో కలిశెట్టి అప్పలనాయుడు మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పంట బీమా క్లెయిమ్‌లో.. అత్యధికంగా 40 శాతం మంది రైతులు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారని వివరించారు. మొత్తం రూ. 6,604 కోట్ల పెండింగ్ బీమా క్లెయిమ్స్‌లో.. ఆంధ్రప్రదేశ్ రైతులకే రూ.2,565 కోట్లు పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. 2022 నుంచి 2024 మధ్య కాలంలో సుమారు 30 లక్షల మంది రైతులు బీమా కోసం ఎదురు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాయలసీమ ప్రాంతం తీవ్రంగా ప్రభావితం అయ్యిందని తెలిపారు. కర్నూల్ జిల్లాలో 4లక్షల మంది, అనంతపురంలో 3 లక్షలు, కడపలో 2 లక్షలు, సత్యసాయి జిల్లాలో 2 లక్షల మంది రైతులు పంట నష్ట బీమా పరిహారాన్ని పొందలేకపోయారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రబీ, ఖరీఫ్ పంటల సీజన్‌లో జగన్ ప్రభుత్వం రైతులని నిర్లక్ష్యం చేసిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విమర్శించారు. ఇకపోతే ఢిల్లీలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. దేశ రాజధానిలో టీడీపీ కార్యాలయం ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సూచించారని అన్నారు. ఈ మేరకు కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాలా ఖట్టర్‌ను కలిశామని.. ఢిల్లీలో టీడీపీ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరామని చెప్పుకొచ్చారు. గతంలో టీడీపీ కార్యాలయం కోసం స్థల పరిశీలన జరిగిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గుర్తుచేశారు.

## జిల్లాలు, మండలాల పేర్ల మార్పు

**- మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు**

**అమరావతి,జులై 22 ( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు, పేర్లు మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. దీనికి సంబంధించి అధ్యాయనం కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు– చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడుగురు మంత్రులతో ఉప సంఘాన్ని నియమించింది. మంత్రి వర్గ ఉప సంఘం కన్వీనర్‌గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో వెల్లడించింది. పరిపాలన సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం తెలిపింది. ఇక, జిల్లా రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ ప్రభుత్వం సూచించింది. సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశిరచాలని చెప్పుకొచ్చింది. అలాగే, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సరిహద్దులు నిర్ణయించాలని తెలిపింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజానిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలనూ పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొనింది.

# తిరుమలలో వైకుంటం క్యూ కాంప్లెక్స్-3 నిర్మాణం

**- తిరుమల కార్యాలయాలన్నింటికి ఒకే పరిపాలనా భవనం**

**- అలిపిరి వద్ద సదుపాయాల కోసం కమిటీ నియామకం**

**- ఒంటిమిట్ట రామాలయంలో నిరంతరాయంగా అన్నప్రసాద వితరణ**

**- టిటిడి పలుకీలక నిర్ణయాలు...వెల్లడించిన ఇవో,చైర్మన్**

**తిరుమల,జులై 22( వెలుతురు):**



తిరుమలలో రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్–3 నిర్మించేందుకు.. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించేందుకు నిపుణుల కమిటీ వేయాలని నిర్ణయించినట్లు టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఇవో శ్యామలారావు తెలిపారు. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకేచోట ఉండేలా పరిపాలనా భవనం నిర్మించాలని నిర్ణయించామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మంగళవారం సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు చైర్మన్ బార్ నాయుడు, టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ –3 నిర్మాణంపై చర్చించామని... కమిటీ– నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు– వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 320 ఆలయాలకు మైక్ సెట్లు– ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ.18కోట్ల నిధులు కేటాయించ నున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో ఆగస్టు నుంచి అక్కడ మూడు పూటలా భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. ఏఐ టెక్నాలజీ అమలుకు విధానపరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని బీఆర్ నాయుడు చెప్పారు. దీన్ని అధిగమించేందుకు రెండు ప్రముఖ సంస్థలు కసరత్తు చేస్తున్నాయన్నారు. త్వరలోనే ఏఐ సాంకేతికత అమలు చేసి భక్తులకు త్వరిగతిన దర్శనం కల్పిస్తామని తెలిపారు. హిందూయేతర ఉద్యోగులపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందని ఆయన చెప్పారు. అన్యమత ఉద్యోగులపై నిఘా పెట్టామని.. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తితిదే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈవో శ్యామలరావు తెలిపారు. ఎక్కువ సమయం వేచి ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అలిపిరి, శ్రీవారి మెట్టు– నడకమార్గంలో వచ్చేవారికి మెరుగైన వసతులు కల్పిస్తాం. శిలాతోరణం, చక్రతీర్థం సమగ్రాభివృద్ధికి ఆర్కిటెక్చరల్ కన్సల్టెన్సీ నియామకంపై చర్చించాం. వసతి గదుల కోసం వేచి ఉండేవారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం చర్యలు చేపడతాం. తితిదే తరఫున ఆలయాల విస్తరణపై ఆలోచనలు చేస్తున్నాం. శ్రీవారి సేవకు సంబంధించి చాలా సంస్కరణలు తీసుకొస్తున్నాం. డిజిటల్, సోషల్ మీడియా ద్వారా భక్తులకు జరిగే మోసాలను నివారించే అంశంపై చర్చించాం. తితిదేలో 142 మంది కాంట్రాక్ట్ డ్రైవర్లను క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని నిర్ణయించామని తెలిపారు. తిరుమలలో భక్తుల వేచి ఉండేందుకు అనువైన నిర్మాణాలు ఎలా చేయాలనే దానిపై కన్సల్టెన్సీని నియామకం చేపడతాం అన్నారు. ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన ప్రాంతాల్లో మూడు కేటగిరీల్లో భజన మందిరాలు నిర్మించేందుకు శ్రీవాణి ట్రస్ట్ నిధులు విడుదల చేస్తాం. కడపలో వేల సంవత్సరాల చరిత్ర గల శివాలయం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని ఈవో తెలిపారు.

# త్వరలో ఆడబిడ్డ నిధి పథకం

**- ఇచ్చిన హామీ అమలుకు కసరత్తు**

**- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడి**

**నంద్యాల,జులై 22( వెలుతురు):**




ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వడివడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకాన్ని కూడా త్వరలోనే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ఆడబిడ్డ నిధి పథకానికి రూపకల్పన చేశారు. ఈ పథకంలో భాగంగా ప్రతి మహిళకు కూటమి ప్రభుత్వం నెలకు రూ.15000 అందించనుంది. ఈ పథకం ప్రకారం 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న వారికి బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నారు. ఈ పథకంపై మంత్రి ఆనంరామనారాయణ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఆడబిడ్డ నిధిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లి, ఉద్యోగం వచ్చే వరకు కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధితో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. చెప్పిన మాట చేసి చూపించే వ్యక్తి చంద్రబాబునాయుడు అని అభివర్ణించారు. మంగళవారం నంద్యాల జిల్లాలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలను చాలామంది అవహేళన చేశారని... కాని ప్రజలు విశ్వసించారు, గెలిపించారని అన్నారు. దుర్వేసి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో సుంకులమ్మ గుడిని నిర్మిస్తామని మాటిచ్చారు. ఆగస్టు 15వ తేదీ నుంచి ఏపీలో ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు పూజారికి ప్రతినెల రూ.10 వేలు ఇవ్వనున్నామని ప్రకటించారు. నంద్యాల జిల్లాలో 47 ఆలయాలకు రూ. 43 కోట్లు– కేటాయించామని చెప్పుకొచ్చారు. కాల్వబుగ్గ ఆలయానికి రూ.4కోట్లు– ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల పుస్తకాలపై జగన్ ఫొటో వేయించుకున్నారని విమర్శించారు. రైతుల భూములను ప్రభుత్వ భూమి పేరుతో రుణం తీసుకోవాలని వైసీపీ కుట్ర చేసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరోపించారు.

## కురళ కాంగ్రెస్‌లో థరూర్ వివాదం

**- ఆయనను దూరం పెట్టామన్న మురళీధరన్**

**- ఏ అధికారంతో ఈ ప్రకటన చేశారంటూ థశిథరూర్ ఎదురుదాడి**

**తిరువనంతపురం,జులై 22( వెలుతురు):**



కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఓ రకంగా ఆయనను దూరం పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా వెళు_న్న తిరువనంతపురం ఎంపీ శశథరూర్‌కు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ– మాజీ అధ్యక్షుడు కె.మురళీధరన్ కు మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. జాతీయభద్రత విషయంలో దపార్టీలకు అతీతంగా స్పందించాలంటూ శశిథరూర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మురళీధరన్ గత ఆదివారంనాడు ఘాటుగా స్పందించారు. అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన క్రమంలో తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని నమ్మి దానిపై నిలబడ్డానని చెప్పారు. రాజకీయాలు అంటేనే పోటీ– అని, తనలాంటి వాళ్లు పార్టీని గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని అన్నారు. అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని అన్నారు. జాతీయ భద్రతకు తాను ఎప్పుడూ తొలి ప్రాధాన్యతనిస్తానని, ఏ రాజకీయ పార్టీ అయినా దేశాన్ని మెరుగుపరచాలనే కోరుకుంటు–ందని చెప్పారు. సిద్ధాంతాల పరంగా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉన్నా సురక్షితైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలన్నారు. జాతీయ ఐక్యతకు రాజకీయాలు అడ్డుకారాదని అన్నారు.

## ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీల గొడవ

**- హరిహరవీరమల్లుపై బాలినేని ఫ్లెక్సీల తొలగింపు**

**ఒంగోలు,జులై 22( వెలుతురు):**




ప్రకాశం జిల్లా ఒంగోలులో మరోసారి ఫ్లెక్సీల రగడ రచ్చకెక్కింది. డిప్యూటీ– సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా సినిమా 'హరిహర వీరమల్లు' మూవీ ఫ్లెక్సీలను తొలగించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫోటోలతో హరిహర వీరమల్లు ఫ్లెక్సీలు ఒంగోలులో ఏర్పాటు చేశారు. బాలినేని ఫోటోలతో ఏర్పాటు– చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ఫ్లెక్సీల తొలగింపును బాలినేని అనుచరులు తప్పుపట్టారు. మున్సిపల్ అధికారుల అనుమతి ఇవ్వటంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి ఫ్లెక్సీలను బాలినేని అనుచరులు యధాస్థానంలో ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బాలినేనికి పవన్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. బాలినేని జనసేనలో చేరికని గత కొంతకాలంగా టీడీపీ, జనసేన క్యాడర్ వ్యతిరేస్తోంది. పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా జులై 24 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా తన ఫోటోలతో వీరమల్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను తొలగించగా.. మున్సిపల్ అధికారుల అనుమతితో తిరిగి యధాస్థానంలో ఏర్పాటు– చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com